నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 16 పేజీలు


## కళ్యాణోత్సవానికి ముస్తాబైన లక్ష్మీనారాయణుడు


నేటి నుంచి ఐదు రోజులపాటు ప్రత్యేక యాగాలు, పూజలు 20న స్వామివారి కళ్యాణం కన్నులపండువగా ఏర్పాట్లు



9లో...

# నేడు దేశవ్యాప్త బంద్

- వాహనాల రాకపోకలు నిలిపివేత
- రవాణా వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు



నేడు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు

పరీక్ష సమయానికి గంట ముందు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం

**నల్లగొండ, ప్రభాతవార్త:** దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త గ్రామీణ బంద్ నకు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపునకు పలు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు మద్ధతునిచ్చాయి. ఈ నెల 16న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనుంది. భారత్ బంద్ తో పాటు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దేశవ్యాప్తంగా ప్రధాన రహదారులపై రైతులు భారీగా 'చక్కా జామ్' లలో పాల్గొంటారు. పంజాబ్ లో శుక్రవారం నాలుగు గంటల పాటు రాష్ట్ర, జాతీయ రహదారులను మూసివేయనున్నారు.

2 లో..



## ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు..

- నేడు ఆంగ్ల ప్రయోగ పరీక్ష
- ఈ విద్యాసంవత్సరం నుండే అమలు
- 19న పర్యావరణ విద్య పరీక్ష

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఇంటర్మీడియట్ స్థాయిలో ఆంగ్ల భాషపై విద్యార్థులు మరింత పట్టు సాధించేందుకై ఒకవైపు ప్రభుత్వం మరోవైపు ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇంగ్లీష్ మాధ్యమానికి రోజు రోజుకు ప్రాధాన్యత పెరుగుతుంది. ప్రభుత్వ కళాశాలల్లో సైతం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు హాస్టల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. కొత్త గ్రూప్‌లను ప్రవేశపెడుతున్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో వృత్తి విద్యాకోర్సులను ప్రవేశపెట్టి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రతి ఏటా కొత్త వృత్తి విద్యా కోర్సును ప్రవేశపెడుతుండడంతో ఉపాధి అవకాశాలు పొందేందుకు కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు.

2 లో..

## పొగమంచుతో కమ్మేసిన రోడ్లు



పొగమంచుతో దారి కనిపించక ప్రమాదాలు

16 లో..

## నందికొండలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస

తీర్మానం నెగ్గడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు



16లో...

# ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు

మొదటి పేజీ తరువాయి

అన్ని కళాశాలల్లో ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో బాషపై పట్టు సాధించే దిశగా ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ఈ విద్యాసంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో ప్రయోగ పరీక్షలను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నాలుగు దశల్లో ప్రయోగ పరీక్షలు పూర్తి అయ్యాయి. భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం, జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రం తదితర సబ్జెక్టులకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి అయ్యాయి. ఈ నేపథ్యంలో నేడు ఇంగ్లీష్ ప్రయోగ పరీక్షలను నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నేడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహించనున్నారు. 80 మార్కులు థీరికి, 20 మార్కులు ప్రయోగ పరీక్షకు కేటాయించారు. నాలుగు దశల్లో నిర్వహించే ప్రయోగ పరీక్షలో 20 మార్కులకు గాను 7 మార్కులు వస్తే ఉత్తీర్ణులు అవుతారు. ఎవరైనా విద్యార్థులు గైర్హాజరు అయితే ఫెయిల్ అయినట్లుగా ఫలితాలు ప్రకటిస్తారు. ఆంగ్ల భాషపై సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఈ విద్యాసంవత్సరం నుండి నాలుగు దశల్లో ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను నిర్వహిస్తున్నారు. కమ్యూనికేటివ్ ఫంక్షన్స్, ఇందులో ఏదైనా ఒక అంశంపై ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు సంభాషించుకునే తీరును అధ్యాపకులు పరీక్షిస్తారు. రెండవది జస్ట్ ఏ మినిట్ (జామ్) పేరుతో మరో అంశంపై విద్యార్థులు నిమిషంలోపు అనర్గళంగా మాట్లాడాలి. మూడవది రోల్ప్లే, తల్లిదండ్రులు లేదా మరేదైనా అంశంలో విద్యార్థులు టీంగా చర్చించారు. నాలుగవ పరీక్షలో లిజనింగ్ కాంప్రహెన్షన్ పేరుతో గ్రహించే శక్తి పెంపొందించేందుకై విద్యార్థులను అధ్యాపకులు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగు దశల్లో పరీక్ష నిర్వహించిన అనంతరం వారి ప్రతిభ ఆధారంగా మార్కులు ఇస్తారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో మూడు విడతల్లో ప్రాక్టికల్ పరీక్షలు జరిగాయి. నేడు నిర్వహించే ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షతో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ముగియనున్నాయి. ఇప్పటి వరకు జరిగినా మూడు దశల్లో ప్రయోగ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు నాలుగవ విడతలో జరిగే పరీక్షకు హాజరయ్యేలా అవకాశం కల్పించారు. విద్యార్థులు నిర్లక్ష్యం వహించకుండా ప్రయోగ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. ఈ నెల 19న ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష నిర్వహించనున్నారు. కొత్తగా ఆంగ్లలంలో రెగ్యులర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్ష నిర్వహిస్తుండడంతో నైతికత, మానవ విలువలు అంశంపై పరీక్ష నిర్వహించడం లేదు. గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మాత్రమే ఈ నెల 17న ఈ పరీక్ష నిర్వహించనున్నారు. 19న నిర్వహించే పర్యావరణ విద్య పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులంతా హాజరు కావాల్సి ఉంటుంది. ఆంగ్ల ప్రయోగ పరీక్షలో విద్యార్థులకు వచ్చిన మార్కులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసుకుంటుంది. వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుంది. నేటితో ప్రాక్టికల్ పరీక్షలు ముగియనుండడంతో ఈ నెల 28 నుండి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్ల నియామక ప్రక్రియ కొనసాగుతుంది. పరీక్ష కేంద్రాల ఎంపిక కూడా పూర్తి అయ్యింది. శిక్షణ ఇచ్చి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ల నియామకం కూడా కొనసాగుతోంది. థియరీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించేందుకు ఇంటర్బోర్డు అధికారుల ఆదేశాల మేరకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# నేడు దేశవ్యాప్త బంద్

మొదటి పేజీ తరువాయి

రైతులు ప్రధానంగా ఈ కింది డిమాండ్లతో భారత్ బంద్కు పిలుపునిచ్చారు. "రైతులకు పింఛన్లు అందించాలి. పంటలకు సరైన కనీస మద్దతు ధర ప్రకటించాలి. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. కార్మిక చట్టాల సవరణలను ఉపసంహరించుకోవాలి" అనే ప్రధాన డిమాండ్లతో రైతులు ప్రస్తుతం ఉద్యమ బాట పట్టారు. వీటితో పాటు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని, శ్రామిక శక్తిని కాంట్రాక్ట్ చేయవద్దని, ఉపాధి హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## భారత్ బంద్ ప్రభావం

గ్రామీణ భారత్ బంద్ కారణంగా గ్రామాల్లో ఆటోలు బంద్ బాట పట్టారు. రవాణా, వ్యవసాయ కార్యకలాపాలు, ఉపాధి హామీ గ్రామీణ పనులు, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామాల్లోని దుకాణాలు, గ్రామీణ పారిశ్రామిక, సేవా రంగ సంస్థలు ఫిబ్రవరి 16న మూతపడనున్నాయి. " ఫిబ్రవరి 16న అన్ని వ్యవసాయ కార్యకలాపాలు, ఉపాధిహామీ, గ్రామీణ పనులను నిలిపివేయాలని రైతు సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఆ రోజు ఏ రైతు, వ్యవసాయ కార్మికుడు లేదా గ్రామీణ కార్మికుడు పని చేయరు" అని ఎస్కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యుడు డాక్టర్ దర్శన్ పాల్ తెలిపారు. అంబులెన్స్ లు, వార్తాపత్రికల పంపిణీ, వివాహం, మెడికల్ షాపులు, బోర్డు పరీక్షలకు వెళ్లే విద్యార్థులు వంటి అత్యవసర సేవలను సమ్మె సమయంలో నిలిపివేయబోమని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలో బంద్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కమ్యూనిస్టులు, కార్మిక సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉదయం నుండి బంద్ ప్రభావం ఉంటుంది. నేడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యం అప్రమత్తమై తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను పరీక్ష సమయానికి కంటే ముందుగానే విద్యార్థులు పరీక్ష హాల్లోకి చేరుకునే విధంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆటోలు, బస్సులు ఇతర వాహనాల రాకపోకలు కు ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కరాటే దోహదపడుతుంది

ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎస్ఐ



చండూరు, 15 ఫిబ్రవరి, ప్రభాతవార్త: ఈ నెల 11న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి షోటోకాన్ కరాటే టోర్నమెంట్లో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు బయటికి పంపించాలంటే భయపడుతున్నారని, బాలికలు చదువుతోపాటు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునే విధంగా కరాటే నేర్చుకోవాలని అన్నారు. కరాటే వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా అవుతారని, అంతేకాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, అందరూ కరాటే నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ట్రస్మాజిల్లా అధ్యక్షులు ,గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సిరికొండ వెంకన్న, కరాటే ట్రైనర్ శ్రీధర్ సాగర్, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయగా, పలువురు అధికారులుగా వ్యవహరించి పాఠశాల బాధ్యతలను నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయురాలిగా కంబాలపల్లి స్నికిత, జిల్లా కలెక్టర్గా మాదరబోయిన గాయత్రి, డీఈవోగా గూడపూరి వర్షిత్, ఎంఈవో గా శిరసనగండ్ల అఖిల, విద్యాకమిటి చైర్మన్గా మునుగోటి జయంత్ ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తాజా మాజీ ఉపసర్పంచ్ సొగ్గల నరేష్యాదవ్, మాజీ పాలకవర్గ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పాలకవర్గ తాజా మాజీ సభ్యులను, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మేడి వీరస్వామిలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జానకి, ఉపాధ్యాయులు అదిలా, పద్మావతి, భారతి, విమల, సంతోష తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐగా పదోన్నతి పొందిన సక్రునాయక్

పలుగురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు. సన్మానాలు



పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త: గుడిపల్లి పోలీస్ స్టేషన్లో గత 6సంవత్సరాల కాలంగా జమిందార్గా పనిచేసిన ఇస్లావత్ సక్రనాయక్కు ఏఎస్ఐగా పదోన్నతి పొందినారు, గురువారం నాడు మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనను అభినందించడంతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలోని రాజాకొండ పోలీసు స్టేషన్లో ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు, నాకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, తోటి ఉద్యోగులకు, పత్రిక విలేకరలకు అందరికి కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

జై స్వరాజ్ పార్టీ నాయకుడు పురం సంతోష్ కుమార్



చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నేడు (ఈనెల 16న శుక్రవారం ) ఒక్కరోజు చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని జై స్వరాజ్ పార్టీ నాయకుడు పురం సంతోష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కనీసం రూ. 26వేలు ఇవ్వాలని, పెన్షన్ను రూ. 10వేలకు పెంచాలని, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులరైజేషన్ చేయాలని, ఇన్కంట్యాక్స్ రీయింబర్స్మెంట్ ఇవ్వాలనే పలు డిమాండ్లతో సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మిక సంఘాలు, ప్రతిపక్ష పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ సమ్మెకు జై స్వరాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## ఉద్యోగులమంతా ఐక్యంగా సమస్యలను సాధించుకోవాలి: గడ్డం జ్ఞానేశ్వర్



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: నాల్గవ తరగతి ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సమస్యలను సాధించుకోవాలని , ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ హామీ ఇచ్చారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పిఆర్సి, డిఎల్, సిపిఎస్ సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులకు అవసరమైన హెల్త్కార్డుల జారీకి కృషి చేస్తానని తెలిపారు. జీవో నెం.212 సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానన్నారు. ఈ కార్యక్రమంఓ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధనరాజ్, రాష్ట్ర కోశాధికారి దాస్య నాయక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగుల బిక్షమయ్య, మేడి మణికుమార్, జిల్లా సహాయ అధ్యక్షురాలు బి. రేణుక, కోశాధికారి సిహెచ్ సైదులు, మాజీ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా రాజ మల్లయ్య, రాజయ్య, రషీద్, రాములు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సత్కరించారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల నిర్మాణాలను గురువారం 1,2,3,9,19 వార్డు కౌన్సిలర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో సర్వాంగ సుందరంగా తీరి ్చదిద్దుతా మన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల సతీష్, కామిశెట్టి భాస్కర్‌గుప్తా, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, చింతల వెంకట్‌రెడ్డి, రావుల స్వామి, పల్సం సత్యం తదితరులున్నారు.

## ఘనంగా ధర్మభిక్షం జయంతి వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షం అని గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్‌లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర ్మభిక్షం 102వ జయంతి వేడుకలను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో తోర్పునూరి వెంకటేశం, ఊడుగు మల్లేశం, ఉష్కాగుల శ్రీశైలం, చెరుకు లింగస్వామి, బొంగు రమేష్, రాజపేట అశోక్, మహేందర్, రాజపేట అశోక్, సందగళ్ల సతీష్, అంతటి బాలరాజు, సుర్వి నర్సింహా, మొగుదాల రమేష్‌గౌడ్, వర్కాల ఇస్తారి, లింగస్వామి, బాలరాజు, గణేష్, శ్రీకాంత్, వివకుమార్, రాజు, వివ, కృష్ణ, శ్రీకాంత్, శివకుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**చిట్యాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్ తల్లి జడల ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ముత్తమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, కాటం వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పలు పార్టీల నాయకులు గుండె బోయిన సైదులు, జగిని బిక్షంరెడ్డి, జిట్టా నగేష్, నారాబోయిన శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం పొర్లగడ్డతండాలో బంజారాల ఆరాధ్య వైదం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గురువారం ఘణంగా నిర్వహించారు. ఆయన చిత్ర ప్రటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాజు నాయక్, స్పెషల్ ఆఫీసర్ జానయ్య, సెక్రటరీ సతీస్, ఉపాధ్యాయులు సైదులు, గ్రామస్తులు జగ్రామ్, దశరథ, పాండు, తుకారం, లక్ష్మణ్, భాన, ఆశాలు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

## గుజ్జలో ఘనంగా స్వపరిపాలన వేడుకలు


సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను చిన్నారులు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఒకరోజు పాటు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా విద్యార్థినీ, విద్యార్థులు చక్కటి ప్రతిభ కనపర్చి వేడుకలను నిర్వహించుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా ఎర్ర రోహిత్, ఎంఇఓగా బోళ్లెం ఈశ్వర్, సర్పంచుగా వస్కుల శ్యాం దీక్షిత్, చైర్మన్‌గా బొల్లెం కార్తీక్ తదితరులు తమ ప్రతిభ కనపర్చారు. ప్రతిభ కనపర్చిన చిన్నారులను ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయుడు నందికొండ శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత మాజీ ఎమ్మెల్యే:రవీందర్ కుమార్

పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి15,ప్రభాతవార్త:



దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ కుమార్ నాయక్ అన్నారు,గురువారం నాడు పిఏపల్లి మండలం లోని మేడారం గ్రామంలోని జాతర సందర్భంగా శ్రీ లక్ష్మినర్సింహ్మాస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటి సభ్యులు వారిని శాలువాలతో సత్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచి ంతన అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి, ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్,మాజీ సర్పంచ్ కలుసాని అరుణా ప్రభాకర్‌రెడ్డి, పాల్వాయి రంగారెడ్డి,సుదాకర్‌గౌడ్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసీఎస్ చైర్మన్:తేరా మణిపాల్‌రెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి15,ప్రభాతవార్త:** పిఏపల్లి మండల కేంద్ర ంలోని వ్యవసాయ సహకార పరమితి బ్యాంక్ కార్యలయంలో పని చేస్తున్న కంభం పాటి మహేష్ వివాహ వేడుకలో పిఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారయణరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఆయన వెంట వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, ఘనపురం శంకర్, దర్మపురం శ్రీనివాస్, మల్లయ్య, కోటేష్, గోవర్ధన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు



## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

కట్టంగూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రంలోని అంబటి వాగులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, బాధితుడు కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం కట్టంగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబటి వాగునకు చెందిన వద్ది మల్లేష్‌గౌడ్ తన రోజువారి కార్యక్రమంలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడిన మల్లేష్ గౌడ్‌ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతని తుంటి ఎముక విరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన మల్లేష్‌గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించి మెరుగైన వైద్యం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి బాలుగౌడ్ భరోసా

కట్టంగూర్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త



విద్యుదాఘతంతో పూర్తిగా ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబానికి పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు,బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్ తనవంతు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలకేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన పర్వతం సైదులుకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుదాఘతంతో పూర్తిగా దగ్ధమైంది. ఇల్లు,ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైనారు. దీంతో పెద్ది బాలనర్సింహగౌడ్ తనవంతు సహాయంగా గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదువేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, కళ్లెం నగేష్, అంతటి నగేష్,అంతటి రమేష్, మహేష్, కళ్లెం శ్రీను, కళ్లెం రామాంజనేయులు, కడమంచి భాష తదితరులు పాల్గొన్నారు.

## అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 15:



అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు రామడుగు సెక్టార్ మారేపల్లి గ్రామంలోని జెడ్‌పీహెచ్ఎస్ ప్రైమరీ హైస్కూల్‌లో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ కె.సరిత, స్కూల్ హెచ్ఎమ్ శ్రీనయ్య, జితేందర్‌రెడ్డి, స్కూల్ టీచర్స్, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):



రానున్న వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో, దొరకుంట గ్రామ స్పెషల్ అధికారి వెంకట రామచందర్‌రావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని ద్వార కుంట గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నందు మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి వాటర్ ట్యాంకులకు భగీరథ పైపులైన్ కనెక్షన్‌లను కలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాటా ్లడుతూ.. పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్యలు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జీవిత, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు షేక్ జబ్బార్, మధుబాబు, పాలికి సురేష్, మూట్టేని శ్రీను, కొక్కు రామకృష్ణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయాలు సాధించాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):



సేవాలాల్ మహారాజ్ ఆశయాలను సాధించాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం కోదాడలో ప్రభుత్వ పరంగా సేవాలాల్ జయంతి నిర్వహించి మాట్లాడారు. గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన ధన్యజీవి సేవాలాల్ అన్నారు. గిరిజన సంస్కృతిని ప్రతిభంభించే విధంగా నృత్య రూపకాలు ప్రదర్శించారు. గిరిజన ఉద్యోగులను ఘనంగా సన్మా నించారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎంపీపీ మల్లెల రాణి, బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి, ఎంఈఓ సలీం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

కోదాడ రూరల్,(ప్రభాతవార్త):




కోదాడ మున్సిపాలిటీకి సంబంధించిన బడ్జెట్‌ను గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశంలో కౌన్సిలర్లు ఆమోదించారు. చైర్ పర్సన్ సామినేని ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 74.80కోట్లతో అధికారులు బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు సభ్యులు ఏకగ్రీవం తమ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమీషనర్ రమాదేవి, పలువురు సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి అందుబాటులోకి టీటీడీ కళ్యాణ మండపం

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** టీటీడీ కళ్యాణ మండపంలో పెళ్లి చేసుకున్న దంపతులకు తిరుమల వెంకటేశ్వర స్వామీ ఆశీస్సులు లభిస్తాయని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల టీటీడీ కళ్యాణ మండపానికి ఇటీవల అన్ని వసతులు సమకూర్చి ఆధునికరించిన భవనమును నిర్వాహకులు జగని ప్రసాద్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ మండప నిర్వహకులు జగిని ప్రసాద్, పట్టణ ప్రముఖులు పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, గరినే శ్రీధర్, కొండపల్లి వాసు, కుక్క దప్పు బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే డ్రైనేజ్ నిర్మాణం

-కావాలనే మాజీ సర్పంచ్ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం

-కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి



**అనంతగిరి ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధిని ఓర్వలేక, రాజకీయ కోణంలో సమస్యలను సృష్టించే ప్రయత్నం శాంతినగర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి చేస్తున్నారని కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన శాంతినగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామంలోని 2వ వార్డులో నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణం పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణం జరుగుతుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో డ్రైనేజి నిర్మాణం జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గునుకుల స్వరూపా వెంకటరెడ్డి, మాజీ వార్డు మెంబర్ కరిశ పుల్లయ్య, సింగారెడ్డి అనిల్ రెడ్డి, బద్దం బాలకృష్ణారెడ్డి, కరిశ రవి, మర్రి వెంకటేశ్వరరావు, కొత్త వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమర జవాన్‌లకు ఘనంగా నివాళులర్పించిన మునగాల జనవేదిక

మునగాల ప్రభాతవార్త:



మన నేటి తెలంగాణ సరిగ్గా 5 సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 14న పుల్వామా అమర జవాన్లపై ఆర్డీఎస్ బాంబుతో ఉగ్రవాదులు నిర్వహించిన మెరుపు దాడిలో వీరమరణం పొందిన 43 మంది సిఆర్పిఎఫ్ అమర జవాన్‌ల ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని మునగాల జన వేదిక కన్వీనర్ సిహెచ్.సీతారాం అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నుండి స్థానిక పై ఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి వరకు మునగాల జన వేదిక ఆధ్వర్యంలో అమర జవాన్ల వీరత్వాన్ని స్మరిస్తూ కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నిరంజన్, సత్యనారాయణ రెడ్డి, జన వేదిక సభ్యులు మీసేవ శర్మ, చింతకాయల ఎల్లయ్య, గరపాకుల సతీష్, అయితరాజు వీరు తదితరులు పాల్గొన్నారు.

## రేపాల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో గురువారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుండి రూ.10లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీటీసీ సోమపంగు మోహన్, కాంగ్రెస్ పార్టీ రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు వరకల రమేష్, సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, రేపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ, ఉపాధ్యక్షులు మెగినవర్ల రాజేష్, వెంకటేశ్వర స్వామి, దేవస్థానం చైర్మన్ గండు జితేందర్, శివా లయం చైర్మన్ మెరుగు ముత్తయ్య, మాజీ సర్పంచ్ బెజవాడ కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## టెన్నికాయిట్‌లో గురుకుల విద్యార్థిని ప్రతిభ

నడిగూడెం, (ప్రభాతవార్త):



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎం.కావేరి రాజస్థాన్ రాష్ట్రంలోని మహాతీర్థిలో జరిగిన టెన్ని కాయిట్ నేషనల్ అసోసియేషన్ మీట్‌లో పాల్గొని ప్రతిభ చాటుకుంది. తెలం గాణ రాష్ట్ర జట్టు తరుపున పాల్గొని నిక్స్‌డబుల్‌లో తృతీయ బహుమతిని సాధించినట్లు ప్రిన్సిపల్ సీ.హెచ్.ఘనవిజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 6 నుండి 10 వరకు పోటీలు జరిగాయి. గురువారం కావేరిని ప్రిన్సిపల్ సీహెచ్ ఘనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి నడిగూడెం గురుకుల పాఠశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇమడింపజేశారని అన్నారు. విద్యార్థులు కావేరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ ఎం.వసంత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రేణుక, లెక్చరర్లు వెంకటేశ్వర్లు, రవికృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు సుధారాణి, ఖరీష్మా, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణానికి నోచని పల్లె దవాఖానా

నడిగూడెం, ప్రభాతవార్త ::



మండలంలోని రామాపురం గ్రామానికి మంజూరైన పల్లె దవాఖానా భవనం నిర్మాణానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం రూ.18లక్షలు మంజూరు చేసింది. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థలాన్ని కేటాయించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మాణం చేసి స్థలం కేటాయించగా దవాఖానా భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సదరు స్థలాన్ని రెవెన్యూ అధికారులు మార్పిడి చేసి పట్టా ఇవ్వాల్సి ఉండగా నేటికి ఇవ్వకపోవడంతో పల్లె దవాఖానా భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యం కల్పించేందుకు పల్లెదవాఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వెంటనే స్థల మార్పిడి చేసి పట్టా ఇచ్చి భవన నిర్మాణానికి సహకరించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## నారాయణగూడెంలో అంతర్గత సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మునగాల ప్రభాతవార్త:

గురువారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుండి మంజూరైన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ప్రత్యేక అధికారి మండల తహసిల్దార్ ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి రజిత, మండల కాంగ్రెస్ కార్యదర్శి కాసర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగడంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కెఆర్ఎంబి పై తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాలని మేడిగడ్డ ప్రాజెక్టును బొందల గడ్డగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి కెసిఆర్‌పై మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయ్యాయని గత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు మాత్రమే శంకుస్థాపన చేశారని ఏ ఒక్క కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయలేదని విమర్శించారు. రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ దేశాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్తూ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేయ్యడాన్ని నిరసిస్తూ శుక్రవారం నిర్వహించనున్న దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ



2015లో శంకుస్థాపన చేసిన చర్లగూడెం రిజర్వాయర్ కనీసం భూ నిర్వాసితులకు కూడా పూర్తి నష్ట పరిహారం ఇవ్వలేదు. డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుండి నీరు తీసుకోవాలో కనీసం డిపిఆర్ కూడా ఈ ప్రభుత్వము రూపొందించలేదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతర కోసం వేగంగా ముస్తాబవుతున్న యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మలు

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర కోసం వేగంగా ముస్తాబు అవుతోంది. భక్తులకు ఎలాంటి ఆర్థిక నష్టం కలగకుండా ఇబ్బందులు పడకుండా ఉచిత రవాణా, ఉచిత వైద్యం, ఉంచిత మంచినీటి సరఫరా, ఉచిత వసతి ఏర్పాటు, ఉచిత విద్యుత్తు ఏర్పాటులతో పాటు చివరి రోజు ఉచిత ప్రసాద పంపిణీ కూడా నిర్వాహకులు చేపట్టనున్నారు. మొదటి జాతర అయినప్పటికీ వేలాది మంది భక్తులు మక్కులు చెల్లించుకునేందుకు అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గుట్టలపైన ఆహ్లాద వాతావరణం కమనీయమైన రమనీయమైన ప్రకృతి అందాల మధ్య వెలిసిన అమ్మవార్ల ప్రాంగణం భక్తుల సౌకర్యం కోసం





చదును చేస్తూ ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ భక్తుల వసతి దుకాణాల ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. యాదాద్రి మేడారం భక్తుల జాతరగా నిర్వాహకులు చెబుతున్నారు. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ బోనాలు, 21వ తేదీన సారలమ్మ గద్దెపైకి రావడం, 22వ తేదీన సమ్మక్క గద్దెపైకి రావడం, 23వ తేదీ మొక్కులు 24వ తేదీ అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగుస్తుందని ఐదు జరిగే ఈ జాతరకు అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వలిగొండ ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండా స్థానిక మూసి నది నుండి ఇసుక తరలిస్తున్న బోలుగుల విష్ణుకు చెందిన ట్రాక్టర్‌ను గురువారం ఉదయం 5 గంటల సమయంలో సీ 4434, 4336లు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఎస్ఐ డి.మహేందర్‌లాల్ క్రైమ్ నెంబర్ 56/2024 వీ/ఎస్ 379, ఐపీసీ సెక్షన్ 21(1) ఎంఎండీఆర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

వలిగొండ/భువనగిరి ప్రభాతవార్త: భువనగిరి మున్సిపాలిటీ రాయిగిరి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి జనగాం వైపు సంపత్-నవ్యశ్రీ దంపతులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నవ్యశ్రీ అక్కడికక్కడే మృతి చెందింది. సంపత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దంపతులు జనగాం జిల్లా వెల్దండ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.



## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

మోతె,15ఫిబ్రవరి,ప్రభాతవార్త: మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన బొడపట్ల మమత మంగళవారం గురుకుల బోర్డు విడుదల చేసిన ఫలితాలలో మూడు ఉద్యో గాలు సాధించారు. లైబ్రరి సైన్స్ విభాగంలో డిగ్రీ లెక్చరర్‌గా,జూనియర్ లెక్చరర్‌తో పాటు స్కూల్ లైబ్రేరియన్ ఉద్యోగం సాధించింది. ఈమె బిటెక్‌తోపాటు బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ చదివింది.ఆమె భర్త ఎంఆర్‌సిలో పని చేస్తున్నారు. మమత ఇద్దరు పిల్లలను చూసుకుంటూ మూడు ఉద్యోగాలు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, గ్రామస్తులు ఆనంతం వ్యక్తం చేస్తున్నారు.



# రాజాపేటలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గ్రామోత్సవం

**-భక్తి పాటలతో ఘన స్వాగతం పలికిన శ్రీ రామకృష్ణ సాయి మందిర భజన బృందం**

రాజాపేట ప్రభాతవార్త: రేణికుంట శివారులో కొలువుదీరనున్న సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామివారి విగ్రహం, ఇతర దేవతామూర్తుల విగ్రహాల గ్రామోత్సవ కార్యక్రమం గురువారం రాజాపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపేటలోని అభయాంజనేయ స్వామివారి ఆలయం నుండి రాజాపేట భక్తజనులు, శ్రీ రామకృష్ణ సాయి మందిరం భక్త భజన బృందం పాటలు పాడుతూ సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం భక్త బృందం భక్తి పాటలు పాడుతూ శ్రీ స్వామివారి నామస్మరణ చేస్తూ నృత్యాలు చేయగా గ్రామంలో ప్రధాన వీధుల గుండా బ్రహ్మోత్సవం సాగింది. మహిళలు, ప్రజలు మంగళహారతులతో నారికేళ సమర్పణ చేస్తూ గ్రామోత్సవానికి స్వాగతం పలికారు. జలాభిషేకం చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రాజాపేట గ్రామ



పెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో బ్రహ్మోత్సవం కొనసాగింది.

## ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో గురువారం నాడు బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దేవుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బంజారా సేవా సంఘం గౌరవాధ్యక్షుడు రమావత్ లాలునాయక్ బంజారా సేవా సంఘం మండలాధ్యక్షుడు రమావత్ ధర్మనాయక్, బంజారా సేవా సంఘం సభ్యులు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, జెడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఉద్యోగ నాయకులు సాగర్‌నాయక్, నగేష్‌నాయక్, సీతారాం నాయక్, లోక్యానాయక్, లక్కు నాయక్, ఎంపీటీసీలు రాజునాయక్, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ సిఐ చరమందరాజుకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ సిఐగా బాధ్యతలు చేపట్టిన జి.చరమందరాజుకు హుజూర్‌నగర్ పట్టణ ప్రముఖులు గురువారం శాలువా, బొకేతో సత్కరించి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వరరావు, నలబోలు వెంకటరెడ్డి, రాంరెడ్డి తదితరులున్నారు.

## ఎస్ఐ రవీందర్‌నాయక్‌ను సన్మానించిన జడ్పిటిసి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: నేరేడుచర్లలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రవీందర్‌నాయక్‌ను గురువారం జడ్పిటిసి రాపోలు నర్సయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొంజేటిజ్యోతిబాబులు మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు.





## అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గ్రామాల్లో ఉన్న అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు ధరణితో రైతులు పడుతున్న ఇక్కట్లపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని నార్కట్‌పల్లి నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య కోరారు.గురువారం నూతన తహశీల్దార్‌ను సన్మానించి స్వాగతం పలికి మాట్లాడారు.కార్యక్రమంలో కదారి శ్రీనివాస్, మహ్మద్ ఘనీ, ఎంఆర్ఐ తరుణ్, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు ధర్మభిక్షం

## ..గౌడ సంఘం జిల్లా నాయకులు పాలకూరి యాదయ్యగౌడ్

**మునుగోడు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు , కమ్యూనిస్టు నాయకులు,మాజి పార్లమెంటు సభ్యులు బోమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని మండల కేంద్రంలో గురువారం తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు పాలకూరి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే రాజకీయాలలో రాజకీయాలలో ప్రవేశించి,తోటి విద్యార్థులను చైతన్యపరిచి నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనం అయ్యిందన్నారు.నల్లగొండ జిల్లాలో కార్మిక సంఘాన్ని, కమ్యూనిస్టు సెల్‌ను స్థాపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపిగా ఆయన చట్టపసభల్లో పీడిత ప్రజల గొంతుకు వినిపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ఆయన కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించి దున్నేవాడిదే భూమి అన్నట్లుగా, గీసేవాడిదే చెట్టు అన్న నినాదంతో వారి హక్కులకోసం పోరాడిన యోధుడని,ఆయన సాగించిన కృషి ఫలితంగానే వృత్తిలో భాగంగా గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చిందన్నారు. ప్రజా క్షేత్రంలో చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి, వారి



తరుపున కలబడిన ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన ఆదర్శప్రాయుడు కామ్రేడ్ ధర్మభిక్షం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు నాగరాజు, నకరికంటి యాదయ్యగౌడ్, మాదగోని నరేందర్‌గౌడ్, చాపల శ్రీను,మాదగోని రాజేష్ గౌడ్, ఈదులకంటి కౌలాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, గోపగోని పాపయ్య గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# జవ్వాడ సంఘటపై బిఎస్పీ పోరాడుతుంది

## బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్

**చండూరు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్‌ఎస్ ప్రవీణ్ కమార్ బిసి,ఎస్సీ, మైనార్టీ ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా పోరాడుతుంటే అదే ప్రాంతానిఇక చెందిన మాజి ఎంపి కొండ విశ్వేర్‌రెడ్డి వ్యాఖ్య సిగ్గుపడే విదంగా ఉన్నాయని, క్రిస్టియన్, మైనార్టీ దళిత సోదరులను రాళ్లతో రాడ్లతో రక్తపాతం సృషించిన మూర్ఖులపక్షంగా మాట్లాడారని బిఎస్‌పి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్ అన్నారు.గురువారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ రక్తపాతం బిజెపివల్ల జరిగిందా, ఆర్‌ఎస్‌ఎస్ వల్ల జరిగిందా సమాజం చూస్తుందని,ఇకనైనా కాంగ్రెస్ ,బిజెపి ,బిఆర్‌ఎస్‌లు చోద్యం చూడకుండా వారికి న్యాయం జరిగేలా చూడాలని, సంఘవిద్రోహులపై చర్యలు తీసుకోవాలన్నారు.జవ్వాడ దళితులకు న్యాయం జరిగేవరకు ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోపల్లేటి వినోద్‌కుమార్, బూసిపాక మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

## ...సిఐ జలేందర్‌రెడ్డి

**చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని నాంపల్లి సర్కిల్ సిఐ జలేందర్‌రెడ్డి అన్నారు. చింతపల్లి ,మర్రిగూడ, నాంపల్లి, సర్కిల్ సిఐగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించి చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విలేకరులతో మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ హక్కులకు భగం కలిగిస్తే సహించేది లేదని అన్నారు. ప్రవర్తనలో మార్పు లేకుండా అల్లర్లు సృష్టిస్తే పిడియాక్ట్ నమోదు చేస్తామని అన్నారు.బైండోవర్ తరువాత ఏదైనా




నేరానికి పాల్పడితే జరిమానాతోపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు. ఫేస్‌బుక్, వాట్సప్‌లలో వచ్చే తప్పుడు ప్రచారాలకు స్పందించవద్దని,చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారి వెంట చింతపల్లి ఎస్ఐ యాదయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మాసవారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి. చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాస భాస్కర్,మంజుల కుమార్తె వివాహానికి బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు పూల యాదయ్య, ఉజ్జయిని నర్సింహ్మారావు,మల్లోజు గోపి, జిట్ట జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వేలానికి టెండర్లు వేసిన జాతర నిర్వాహకులు

-ఖరీదుగా మారిన చిన్న మేడారం జాతర

-అడుగడుగునా భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు వేసిన నిర్వాహకులు

-సంబంధిత శాఖల నిర్లక్ష్యం హస్తంతో కార్యకలాపాలు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం చిన్న మేడాజరం జాతర నిర్వాహకులు అధికారుల అండదండలతో అక్రమ ధనార్జనకు, భక్తుల నిలువు దోపిడీకి టెండర్లు పూర్తి చేశారు. ఏకంగా ఎక్సైజ్ పోలీసు శాఖల అధికారుల కళ్ళు కప్పి బెల్ట్ షాపులకు టెండర్ వేశారు. అందుకోసం ఓ వ్యక్తికి రూ.45వేలకు టెండర్ ఖారరు చేసి డబ్బులు వసూలు చేశారు. టెండర్ దక్కించుకున్న సదరు వ్యక్తి జాతరలో ఎన్నైనా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకోవచ్చని ఎంత ధరకైనా మద్యాన్ని విక్రయించుకోవచ్చని నిర్వాహకులు అభయం ఇచ్చారు. అందుకోసం అధికార పార్టీ ప్రతినిధులతోనూ, ఎక్సైజ్ పోలీసు అధికారులతో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని తాము అన్ని చూసుకుంటామని నిర్వాహకులు మద్యం టెండర్లు దక్కించుకున్న వ్యక్తికి అభయమిచ్చారు. మద్యం టెండర్లతోపాటు అధికారులను అడ్డం పెట్టుకొని అనేక అక్రమ టెండర్లు వేసి రూ.15 నుండి 20 లక్షల రూపాయల ఆదాయాన్ని భక్తుల నుండి వసూలు చేసేందుకు నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి చిన్న మేడారం జాతర నిర్వాహకులు భక్తుల ఆర్థిక దోపిడీని కొనసాగిస్తూనే ఉండగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే పేదల దేవతలుగా ఖరీదుగా మారడం పట్ల భక్తులు అసంతృప్తికి లోనవుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తమ నిజాయితీని చాటుకోవాలని కోరుతున్నారు. రాజాపేట మండలంలో చల్లూరు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరలు పేదలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఖర్చు లేకుండా దర్శనాలు మొక్కులు కానున్న నేపథ్యంలో చిన్న మేడారం జాతర నిర్వాహణ పరిస్థితి ఈ విధంగా ఉండడం విశేషం. చిన్న మేడారం జాతరలో మద్యం విక్రయ టెండర్లపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేయగా వారు స్పందించలేదు.

# మేడారంలో కన్నుల పండుగగా శ్రీలక్ష్మినర్సింహ్మా స్వామి కళ్యాణం

**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి15,ప్రభాతవార్త:**



మండలంలోని మేడారం గ్రామంలో శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామిగా నెలకొన్న స్వామి వారి కళా ్యణ వేడుకలను గురువారం నాడు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు, బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారు జామున శ్రీ లక్ష్మినర్సింహ్మా స్వామి కళ్యాణ మహోత్సవం వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవంగా ఆలయ కమిటి సభ్యులు,భక్తులు,ప్రజలు ఘనంగా నిర్వహించారు,కళ్యాణన్నికి చుట్టు ప్రక్కల భక్తులు భారీ సంఖ ్యలో హాజరై కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు,ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ యల్గూరి చెన్నారెడ్డి,వైస్ చైర్మన్ విడియాల సత్యంలు వేడుకలలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా మూడు రోజుల పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు.

# యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## -రాజాపేట ప్రత్యేకాధికారి దినకర్

**రాజాపేట ప్రభాతవార్త:**

యువత గంజాయి మత్తు బారిన పడకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని రాజాపేట ప్రత్యేక అధికారి దినకర్ కోరారు. గురువారం రాజాపేట గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని, అంగన్వాడీ, ఆశ, ఎంఎన్ఎం ఇతర గ్రామపంచాయతీ పరిధి లోని ఉద్యోగులను చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి, దాచేపల్లి రాజు, తాజా మాజీ సర్పంచ్ తాడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ సర్పంచి సోమసాని రాజమల్లయ్య, గౌటే లక్ష్మణ్, నమిల కేదారి, పద్దోళ్ల ప్రభాకర్, రాంగళ్ళ శ్రీనివాసులు, ఎర్రగోకుల జస్వంత్, బెడిద వీరేశం, నరిశెట్టి కరుణాకర్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను సన్మానించిన రఘునాధపురం ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామాన్ని ప్రతినిత్యం శుభ్రంగా ఉంచుతున్నటు వంటి పారిశుధ్య కార్మికులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యదేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కటకం గణేష్, కటకం ప్రశాంత్, కలకుంట్ల సంపత్, రచ్చ నరసింహులు పాల్గొన్నారు.



## లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చెక్కపల్లిలో కబడ్డీ క్యాంపు

-- క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన ముస్కు తిరుపతి రెడ్డి

*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*

నేటి నుండి 18వ తేదీ వరకు సూర్యాపేటలో జరగనున్న 33వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులకు వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలో లయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ క్యాంపు ఏర్పాటు చేయగా ఈ క్యాంపు గురువారంతో ముగిసింది. క్యాంప్ లో పాల్గొన్న క్రీడాకారులకు వేములవాడ పట్టణంలోని శ్రీ ఆంజనేయ ఆటో మొబైల్స్ యజమాని ముస్కు తిరుపతి రెడ్డి క్రీడా దుస్తులను అందించాడు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చొప్పరి మల్లేశం, బొడ్డు రాములు, జిల్లా




ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి, లయ యూత్ క్లబ్ అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, చెక్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గీస శ్రీనివాస్, అడ్డిగ శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల వెంకటేష్, నేరెళ్ళ శ్రావణ్, మెతుకు సంపత్ రెడ్డిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

: గుగులోతు రాజారాం నాయక్

*తుంగతుర్తి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):*



స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే బడుగుల బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి శ్యాంసుందర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బొంకూరి రమేష్, ఎం వెంకన్న, సైదులు, రాకేష్, లక్ష్మయ్య, మల్లేష్, కిరణ్, నాగరాజు, శ్రీకాంత్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్

*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు లైన్స్ క్లబ్ వేములవాడ రాజన్న ఆధ్వర్యంలో మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మోటివేషన్ వ్యాఖ్యత బుర్ర మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులకు పరీక్షలపై భయాన్ని పోగొట్టేలా అద్భుతమైన ఉపన్యాసం ఇచ్చి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న ప్రెసిడెంట్ గోస్కుల రవి, ట్రెజరర్ రోమాల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూరా సదానందం, అంజనీ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం పేరిట చర్చి నిర్మాణంకు అనుమతి ఇవ్వవద్దు

*చందుర్తి, ప్రభాతవార్త.*



ఇంటి నిర్మాణం పేరిట చర్చి నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు తీర్మాణించారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ ప్రత్యేకాధికారి శాంతయ్య అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఇతర గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు చర్చి నిర్మాణం చేపట్టి మత మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతోనే ఇంటి నిర్మాణం పేరిట చర్చి నిర్మాణం కోసం పనులు చేపట్టగా, తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి అడ్డుకోవడం జరిగిందని అన్నారు. గ్రామంలో క్రిస్టియన్స్ లేరని, ఇల్లు నిర్మాణం పేరిట చర్చి నిర్మాణంకు అనుమతి ఇవ్వవద్దని అన్నారు. చర్చి నిర్మాణానికి అనుమతిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి వినోద, నాయకులు లక్ష్మీపతి, నల్లపు దివాకర్, రామిడి మల్లయ్య, గడికొప్పుల పోషవ్వ, పిట్టల చంద్రయ్య, అజీమ్, శ్రీనివాస్, మహేష్, కుల సంఘాల నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**పాలకుర్తి, ప్రభాత వార్త:** పాలకుర్తి మండలం భామల నాయక్ తండాలో మాజీ, తాజా సర్పంచ్ రాజు నాయక్ అధ్యక్షతన గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను గ్రామపెద్దలు, యువకుల ఆధ్వర్యంలో భోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెల్లన్, మంజి, కోట్లియా, సారయ్య, సమ్మయ్య, రాజు, శామ్యూల్, గట్టయ్య, తదితరులు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

- స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త.:గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి, కిష్టంపేట గ్రామంలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుద్ది చేయించారు. పారిశుద్యం కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని కోరారు. అలాగే వీధి లైట్లను ఎప్పటికప్పుడే చూడాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బందితో ముందుకు సాగాలని అన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా స్పెషల్ ఆఫీసర్ల అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. వారం రోజుల పాటు పారిశుద్య కార్య క్రమాలను నిర్వహించడం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలం మూడపల్లి, మర్రిగడ్డ గ్రామాల్లో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న విద్యార్థులకు ఐరన్, విటమిన్ సి మాత్రలను అందజేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో ఆర్‌బిఎస్ వైద్యులు ప్రభాకర్, అభినయ ఫార్మాసిస్ట్ సంధ్య, ఎఎన్ఎం దేవలక్ష్మి, దివ్య, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలంలో ముత్యంపేట తక్కలపల్లి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాల చేత మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గురువారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి సుదర్శన్, జగనం శ్రీనివాస్, బద్దం తిరుపతి రెడ్డి, పంజాల మల్లేశం, పంజాల శ్రీనివాస్, కొంక నర్సయ్య, త్రినాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*మల్యాల, ప్రభాత వార్త:*

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల దూషిస్తూ మాట్లాడినందుకు నిరసనగా మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు గురువారం స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ జడ్పిటిసి ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల శాఖ అధ్యక్షులు సతీష్ రెడ్డి, కటకం వినయ్, నాయకులు లక్ష్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, ప్రవీణ్, లక్ష్మణాచారి, శ్రీకాంత్, బక్కశెట్టి శ్రీనివాస్, హుస్సేన్, మ్యాక సాయి, తాళ్ళ హరినాథ్, మిలిటరీ శ్రీనివాస్, అనిల్ కుమార్, నరసింహ రెడ్డి, మారుతి, రామాంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి సన్మానం

**పాలకుర్తి, ప్రభాత వార్త:** ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ ఫలితా లలో పాలకుర్తి మండలం భామల నాయక్ తండానికి చెందిన సాగర్, శాంలాల్, భరత్, రాజేష్, స్టాఫ్ నర్స్‌గా అక్షర అర్హత సాధించిన వారికి తాజా, మాజీ సర్పంచ్ రాజు నాయక్ పూలమాలతో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్ మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో నిర్వహించే ఉద్యోగ పోటీ పరీక్షల్లో గ్రామంలోని యువకులు పట్టుదలతో పోటీ పరీక్షలలో పాల్గొని ఉద్యోగ అర్హత సాధించి వారి కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా నిలుస్తారని, చదువుకునే యువకులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వారికి అండగా నిలుస్తానని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



క్రీడలతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డిలు అన్నారు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రథమ బహుమతి గెలుపొందిన చందంపేట టీంకు, ద్వితీయ బహుమతి గెలుపొందిన ఎ-1స్టార్ ఫ్రెండ్ టీంకు రూ.33333ల చెక్కును గాజీ నగర్ ఎంపీటీసీ నేనావత్ లక్కిదాస్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, నేనావత్ రాంబాబునాయక్, లాలు నాయక్, మంగ్యానాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

-జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు


*తుంగతుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



గిరిజనుల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సంతు సేవాలాల్ మార్గములో గిరిజనులు నడుచుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవునిగుంట తండాలో గిరిజనుల ఆరాధ్యుడైన సంతు సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించి అనంతరం కాంగ్రెస్ నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు పెండెం రామ్మూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, వెంకన్నగౌడ్, గుగులోతు భాస్కర్, కృష్ణారాజు, వెంకన్న గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబావి గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామపంచాయతీలో గురువారం ప్రత్యేక అధికారి లింగం, గ్రామపంచాయతీ సెక్రటరీ నరసింహులు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు పారిశుధ్యం వీధి దీపాలు, తాగునీటి సమస్య లకు సంబంధించిన విషయాలు చర్చించడం జరిగింది. త్వరలోనే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏరు కొండ రాములు, మాజీ ఎంపీటీసీ పిల్లి రామస్వామి, మావిళ్ల యాదయ్య, పిల్లి కృష్ణ, మావిళ్ల శేఖర్, జాల బుచ్చయ్య పాల్గొన్నారు.

# సంప్రదాయాలను చాటిచెప్పిన పినాకిల్ సంస్కృతి






– సకల కళల ఖజానా పినాకిల్

*నేరేడచర్లటౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో వేలాది సంవత్సరాల చరిత్ర సాంస్కృతిక వైవిధ్యాన్ని, చారిత్రక వారసత్వాన్ని, సర్వ సంస్కృతులనేల ఇండియా అనిమత సామరస్యాన్ని భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం గురువారం సంస కృతి పేరుతో నిర్వహించిన కార్యక్రమం సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యం, సంగీతం, వేషధారణ, తమ కళలు, మాండలికాల ద్వారా చరిత్ర, సంస్కృతిని చాటిచెప్పారు. ఈసందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ అధినేత మదార్ మాట్లాడుతూ నేటి కాలంలో చాలా మంది చరిత్ర, సంస్కృతి గతకాలపు అవశేషాలుగా చూస్తున్నారని అవి మనను ండి వేరుగా పరిగణిస్తు న్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇవన్నీ కనుమరుగై పోతునా న్నయని, మన ముందున్న తరాలవారి పునాదులపై నిర్మించబడ్డాయని మరిచిపోకూడదనే లక్ష్యంతో మన సొంత విలువలు, నైతికతను మెచ్చుకుంటూ,సంస్కృతి, వారసత్వాన్ని సంరక్షించడం, ప్రజలు, చరిత్ర వారి జీవితాల లో ప్రాముఖ్యతను నేటి తరాలకు అనుసంధానించడం కోసం, ఆ మూలాలు సజీవంగా ఉంచడం కోసం ఈ కార్య క్రమ రూపకల్పన జరిగిందన్నారు. అలాగే గతం భవిష్యత్‌కు పునాది అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పురప్రముఖులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధా యయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడ్యునెట్ ఫౌండేషన్‌తో ఎంజియు ఒప్పందం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

సాంకేతిక మరియు కంప్యూటర్ రంగంలో నైపుణ్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఎడ్యునెట్ సంస్థ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే 16 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో ఎంజియు ఇకటిగా నిలువనుంది. ప్రతిష్టాత్మకంగా స్థాపించబోతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఎంజియుకు చోటు దక్కడం సంతోషకరమని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. టాస్క్ మరియు ఎడ్యునెట్ ఫౌండేషన్ సంయుక్త సమర్పణలో ఏర్పాటు చేయబోవు ఈ సెంటర్ ద్వారా అధునాతన సదుపాయాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ద్వారా ఎంసిఏ మరియు ఇంజనీరింగ్ సిఎస్ఇ విద్యార్థులకు అత్యాధునిక సాప్, మెషిన్ లెర్నింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులతో కలిసి విధి విధానాలు చర్చించిన అనంతరం ఒప్పంద పత్రాలను పరస్పరం పంచుకున్నారు. ఎంజియు ప్లేస్‌మెంట్ సెల్ మరియు ఐక్యూ ఏసి



ఆధ్వర్యంలో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా.వై ప్రశాంతి, డా.మిరియాల రమేష్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్చ రేఖ, జయంతి, సుధా సంధ్య, మానస, దుర్గాప్రసాద్ మరియు సంస్థ ప్రతినిధులు రవీందర్ సింగ్, వాహెద్ షేక్, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలంపియాడ్‌లో శ్రీ కృష్ణవేణి విద్యార్థుల విజయ దుందుభి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*




సెమ్స్ ఒలంపియాడ్ నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ 2024లో మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి విద్యార్థుల విజయ దుందుభి మ్రోగించారు. జనవరి 27న నిర్వహించిన సెమ్స్ ఒలంపి యాడ్‌లో 69 మంది విద్యార్థులు ప్రతిభా పురస్కారాలు గెలుచుకున్నారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ డా॥మట్టా చెన్నయ్య అభినందించారు. భవిష్యత్తులో నిర్వహించబోయే నేషనల్ లెవెల్ ఎగ్జామ్స్‌లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయాలి

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో కార్మిక కర్షక ఉద్యోగ మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ బంద్‌కు సిపిఎం పార్టీ కెవిపిఎస్ పూర్తిగా మద్దతు నిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కివిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంగా పని చేయాలని నల్లగొండ ఆర్‌డిఓ అధికారులకు సూచించారు. గురువారం దేవాలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అనేక ప్రాంతాల నుండి తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వసతుల ఏర్పాట్లు చేయాలని అన్నారు. వైద్య, రక్షణ, రవాణా అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంగా పని చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్యానిర్వహణాధికారి నవీన్ కుమార్, డిఎల్‌పిఓ, తహశిల్దార్ వెంకటేశ్వర్లు, డిఈఈ మరియు ఏఈఈ ఆర్‌డబ్ల్యుఎస్, ఎంపిఓ, పిఎస్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా నేడు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు బ్రహ్మోత్సవాల అంకుర్పాణ కార్యక్రమంలో పాల్గొని వేదోక్తంగా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

# కళ్యాణోత్సవానికి ముస్తాబైన లక్ష్మీనారాయణుడు

**నేటి నుంచి ఐదు రోజులపాటు ప్రత్యేక యాగాలు, పూజలు 20న స్వామివారి కళ్యాణం కన్నులపండువగా ఏర్పాట్లు**







కట్టంగూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది. కొలిచిన వారి కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చే స్వామిగా ఈఆలయంలోని లక్ష్మీనారాయణుడు ప్రసిద్ధి గాంచారు. దశాబ్దాలుగా విరాజిల్లుతున్న ఈఆలయంలో ప్రతి మాఘమాసంలో వచ్చే భీష్మ ఏకాదశి రోజున లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీన స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు...వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16వతేదీ నుంచి ఐదు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక యాగాలు, పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆలయపూజారి రామడుగు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ఈ క్రతువులను వైభవంగా జరిపించనున్నారు. ఈనెల 16వ తేదీన గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవాల అంకురార్పణ, అఖండ దీపారాధన, యాగశాల ప్రారంభ పూజలను నిర్వహిస్తారు. 17న గణపతి హోమం, నవగ్రహ హోమం, మన్య సూక్త హోమం, ఆకు పూజ కార్యక్రమాలు, 18న దుర్గా హోమం, శ్రీలక్ష్మీనారాయణ హోమం, 19న శ్రీలక్ష్మీనారాయణ మూల మంత్ర హోమం, సాలగ్రామ సహిత శ్రీలక్ష్మీనారాయణ స్వామి బిల్వార్చన, రుద్ర హోమం, 20వ తేదీన భీష్మ ఏకాదశి పర్వదినాన వార్షిక లక్ష్మీనారాయణ హోమ కార్యక్రమంలో భాగంగా మహా యజ్ఞం, మూల విరాట్, ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, ఎదుర్కోలు ఉత్సవం, సాయంత్రం ఐదున్నర గంటలకు శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగానిర్వహించనున్నారు.

**సుందరంగా ముస్తాబైన ఆలయం....**

వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఆలయానికి నూతన రంగుల దడంతో పాటు విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ స్వాగత ద్వారం వద్ద విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల భారీ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

**భక్తులకు అన్ని వసతుల ఏర్పాట్లు : చైర్మన్ మనోహర్**



శ్రీలక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ వార్డుసభ్యులు రెడ్డిపల్లి మనోహర్ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశామని, ఈ ఉత్సవాలకు భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనోహర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# దేవరకొండ పిఏసిఎస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

**సభ్యులు రాకపోవడంతో అవిశ్వాస తీర్మానం రద్దు**



దేవరకొండ, 15ఫిబ్రవరి, ప్రభాతవార్త: దేవరకొండ ప్రాథమిక సహకార సంఘం (పిఏసిఎస్) చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. దాంతో అవిశ్వాస తీర్మానం రద్దు చేస్తున్నట్లు జిల్లా కోఆపరేటివ్ అధికారి కిరణ్ కుమార్ గురువారం ప్రకటించారు. దేవరకొండ పిఏసిఎస్‌లో 13మంది సభ్యులు ఉన్నారు. అందులో 9మంది సభ్యులు చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని, జనవరి 24న జిల్లా అధికారికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 15న అవిశ్వాస తీర్మానానికి హాజరు కావాలని అధికారులు సభ్యులకు నోటీసులు అందజేశారు. గురువారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సమావేశం నిర్వహించారు. ఉదయం 10గంటలనుండి మధ్యాహ్నం వరకు వేచి చూసినా సభ్యులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో చివరికి అవిశ్వాసం వీగిపోయినట్లు జిల్లా కోఆపరేటివ్ అధికారి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయా ప్రాథమిక సహకా సంఘాలలో అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెడుతున్నారు. ఈ నేపథ్యంలో దేవరకొండ ప్రాథమిక సహకార సంఘంకి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, కాంగ్రెస తన పంతాన్ని నెగ్గించుకోలేకపోయింది.



## సూర్యాపేట వార్త

# ప్రణాళికతో సన్నద్ధం కావాలి



**జిల్లా విద్యాధికారి భిక్షపతి**

**వందశాతం ఉత్తీర్ణత సాధించాలి**

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పదో తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి



అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని జెడ్పి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను గుండ్రాంపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులకు వెళ్ళి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలు పూర్తయ్యే వరకు టీవి, చరవాణికి దూరంగా ఉంటూ చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా బడికి రావాలని, ఉన్న సమయాన్ని చదువుకోవటానికి కేటాయించాలన్నారు. వందశాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లాకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠ్యాంశాలలో ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయులతో వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యతతో ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం అందించాలని హెచ్‌ఎంలను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి, నర్సి రెడ్డి, లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన పల్లపు బుద్ధుడు



చిట్యాల రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: చిట్యాల మండల నూతన తహశీల్దార్‌గా నియమితులై ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి. కృష్ణను మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమనేత, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన తహశీల్దార్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలో నెలకొన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

# ప్రాచీన అయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -ఉచితంగా కంటి జబ్బులకు ఐ డ్రాప్స్ పంపిణీ

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో గురువారం తెలంగాణ, ఎపి, కర్ణాటక రాష్ట్రాల అయుర్వేద సిద్ధ వైద్య నిపుణుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అయుర్వేద సిద్ధ వైద్య నిపుణులు శ్రీకాళహస్తి మనోహరస్వామి విలేకర్లతో మాట్లాడుతూ మనుషుల్లో పిత్తం..వాతం, కపం అనే దోషాల్లో సమతుల్యత లోపిస్తే రోగాలు చుట్టుముట్టుతాయన్నారు. వాటిని అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని మందులు వాడినా తగ్గని రోగాలను ప్రకృతి నిరోధిస్తుందని, అలాగే ప్రకృతిలోని ప్రతి మొక్కలోనూ ఔషధ గుణాలు ఉంటాయన్నారు. మహిళల గర్భ దోషాలను గరిక అకుతో నివారించవచ్చన్నారు. అలాగే గడ్డిచేమంతితో పైల్స్ నయం చేయవచ్చనన్నారు. అయుర్వేదంతో క్యాన్సర్ బారిన పడిన వారిని సైతం బ్రతికించవచ్చని తెలిపారు. అందుకే ప్రాచీన వైద్యాన్ని ప్రజల మంచి కోసం ఉపయోగించడంతో పాటు భావితరాలకు అందించాలనే సంకల్పంతోనే ప్రత్యేక సమ్మేళాన్ని ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. కంటి జబ్బులు ఉన్న వారికి ఉచితంగా ఐ డ్రాప్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుండి 6గంటల వరకు ఉచితంగా మందులు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయుర్వేద సిద్ధ పారం పర్య వైద్యులు కృష్ణంరాజు, రవికుమార్, సురేందర్‌నాయుడు, సురేష్‌ఖాదర్, వాసు, వైస్ఎంపిపి అమరావతి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

తెలంగాణ నుంచి ఎపికి అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గురువారం వాడపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో వాడపల్లి వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా టాటా యోదా వాహనం అపకుండా వెళ్లిందని, దీంతో బార్డర్ సిబ్బందిని అప్రమత్తం చేయగా డ్రైవర్ వాహనాన్ని వదిలి వెళ్లాడన్నారు. వాహనంలో సుమారు 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉన్నాయని, మిర్యాలగూడ నుండి అంధ్రవైపుకు దామరచర్ల మీదుగా తరలిస్తున్నట్లు తేలగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# చెరువు శిఖం కబ్జాకు యత్నం అడ్డుకున్న అధికారులు

*శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడరూరల్), ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ నల్లచెర్వు శిఖం భూములను కబ్జా చేసేందుకు గురువారం కొందరు గుర్తుతెలియని కబ్జాదారులు ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న గ్రామ పత్యేకాధికారి, ఐబిశాఖ డిఇ వెంకటరమణ, ఎఇ రామకృష్ణతో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రూరల్ పోలీసులు చెరువు వద్దకు చేరుకున్నారు. పోలీసులను చూసిన కబ్జాదారులు వాహనాలను వదిలి గుట్టుచప్పుడు కాకుండా జారుకున్నారు. జెసిబి, ఒక డోజర్ వాహనాలను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కబ్జాపై డిఈ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ సతీష్‌ను వివరణ కోరగా అధికారులు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమని, వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించలేదని పేర్కొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



తాళం వేసి ఉన్న ఇంట్లో చోరి జరిగిన సంఘటన గురువారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపిన వివరాల ప్రకారం..అవంతీపురం గ్రామానికి చెందిన శివనేని లక్ష్మి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లింది. ఇంటికి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళంతో పాటు బీరువా తెరిచి దుస్తులు చిందరవందరగా పడేశారు. దొంగతనం జరిగినట్లు భావించిన లక్ష్మిబీరువాలో 48వేల నగదు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మిర్యాలగూడ ఎంపిడిఓగా శేషగిరిశర్మ

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల నూతన ఎంపిడిఓగా ఎం.శేషగిరిశర్మ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన గార్లపాటి జ్యోతిలక్ష్మి సంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లగా, వికారాబాద్ జిల్లా పరిగి ఎంపిడిఓగా పనిచేసిన శేషగిరిశర్మ బదిలీపై మిర్యాలగూడకు వచ్చారు. మిర్యాలగూడ మండలంలో ఉన్న 46 గ్రామాల పరిధిలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడంతో పాటు గ్రామాలాభివృద్ధికి సిబ్బంది సహకారంతో తనవంతు కృషి చేస్తానన్నారు. మర్యాదపూర్వకంగా ఎంపిడిఓకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ అదినారాయణ, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు వి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ఎపిఓ కళా వతి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ పోషయ్య తదితరులు పాల్గొన్నారు.






# మాడ్గులపల్లి తహసిల్దార్‌గా పద్మ

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండల నూతన తహసిల్దార్‌గా పి.పద్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తహసిల్దార్‌గా పనిచేసిన షేక్ జమీరోద్దిన్‌ను బదిలీ చేయడం జరిగింది. ఆయన స్థానంలో తిప్పర్తి తహసిల్దార్‌గా పనిచేస్తున్న పి.పద్మను మాడ్గులపల్లి తహసిల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందరి సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు

# రైతు మల్లయ్య అకాల మరణం తీరని లోటు

## -మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

*శాలిగౌరారం ప్రభాతవార్త:*



శాలిగౌరారంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో అకాల మృతి చెందిన రైతు జోగు మల్లయ్య కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. మల్లయ్య అకాల మరణం కుటుంబానికి తీరని లోటన్నారు. మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్, శేఖర్ బాబు, గంట శంకర్, ఎంపీటీసీ జోగు, రాపాక రాజు, గుండ్ల వెంకన్న, వేముల అశోక్, గుండా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్‌ల అప్పగింత

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



పొగొట్టుకున్న, దొంగిలించబడిన 3 మొబైల్ ఫోన్‌లను గుర్తించి మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు గురువారం బాధితులకు అప్పగించారు. మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం..సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ సాయంతో ఫోన్లను గుర్తించి వాటిని సొంతదారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. సిగ్నల్ అధారంగా సిఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ లోకేషన్ ట్రాక్ చేసి గుర్తించిన కానిస్టేబుల్ రామకృష్ణని సిఐ అభినందించారు. అయన వెంట ఎస్ఐలు కృష్ణయ్య,రాంబాబులున్నారు.

# రామన్నపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త

రామన్నపేటలో మౌళక సదుపాయాలను సమకూర్చి ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతానని స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని 20లక్షల వ్యయంతో చేపడ్తున్న సి.సి రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్దాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని, పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమం వషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. నకిరెకల్‌నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉంటామని, పట్ణఆన్ని ఆదర్శ పట్టణ జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అబివృద్ధి చెందుంతుందని తెలిపారు. అలాగే మండలంలోని సిరిపురం గ్రామంలో 10లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేయనున్న సి.సి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి పున్న లక్ష్మిజ గన్ మోహన్, తహసీల్దారు లాల్‌బహదూర్, నాయకులు గంగుల వెం కటరాజిరెడ్డి ఎం.పి.టి.సి వనం హర్శిణీచంద్రశేఖర్, ఎం.డి రేహాన్, బడుగు రమేష్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఆకవరపు మ దుబాబు, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సి రెడ్డి గోదాసు శిరీషపృధ్వీరాజ్, కొవ య్మ సుశ్మితశేఖర్, రామిని రమేష్,ఎం.డి జమీరుద్దీన్, జెల్లా వెంకటేష్, అక్కెనపల్లి ప్రవీణ్, మిన ు ముల సందీప్, గోదాసు భాస్కర్, చొల్లేటి పాండురంగాచారి, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను విజయవంతం చేయాలి

## ఆలయ కమిటి చైర్మన్ నర్సిరెడ్డి

పెన్‌పహాడ్,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని చీదెళ్ల గ్రామంలో ఈ నెల 24 నుండి 29 వరకు నిర్వహించనున్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటి చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి కోరారు. గురువారం చీదెళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి తిరుపత్మ గోపయ్య స్వాముల ఆలయంలో జాతరకు సంబందించిన వాల్ పోస్టర్,కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలనుండి శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ,అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా జాతరను నిర్వహిస్తున్నామని,జాతరలో తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ మ్యాట్స్‌పై కబడ్డి, మహిళా కోలాటాలు, నెల్లూరివారిచే డ్యాన్స్ బేబి డ్యాన్ కార్యక్రమంతోపాటు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఆలయ కమిటిని సంప్రదించాలని కోరారు.ఈ నెల 24న అమ్మవారి ఊరేగింపుతో ఈ జాతర ప్రారంభమై,29న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం,చంద్రపట్నంతో జాతర ముగియనున్నదని తెలిపారు. జాతరకు విచేస్తున్న భక్తులకు అన్ని రకాల మౌలిక వసతులు,వ్యాపారస్తులుకు అన్ని రకాల సౌకర్యాలను అందిచనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజి సర్పంచ్ ఫరెడ్డి సీతారాంరెడ్డి,ఆలయ కమిటి వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్‌గాంధీ,కీర్తి వెంకట్‌రావు, బిజీగా గోపి,జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్,కొండమీది రాములు,మర్రిపల్లి సీతారాములు,అనంతుల అంజయ్య,వెన్న అమృతారెడ్డి,బొమ్మిడి రవీందర్‌రెడ్డి, రాయిశెట్టి తిరుపతయ్య,కీర్తి ఎలమంచయ్య, పాల్గొన్నారు.



# వంట గది నిర్మాణం పూర్తి చేయాలి

## రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని అనాజిపురం గ్రామంలోని ఆదర్శపాఠశాలలో వంట గది వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మద్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,వంట గది నిర్మాణం పూర్తి చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం ఆదర్శ పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఆదర్శ పాఠశాలో సుమారు 300మంది పిల్లలు చదువుతున్నారని, అదేవిదంగా మద్యాహ్నం భోజనం చేసే పిల్లలకు వంట గది నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఎండకు,గాలికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , వారికి ప్రభుత్వం వంట గ్యాస్ ఇవ్వాలని అన్నారు. నెలల తరబడి బిల్లులు రాక తీవ్రంగా మద్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులకు గురవతున్నారన్నారు. తక్షణమే నెలనెల వంట బిల్లులు అందించి గుడ్డుకు 8 రూపాయల చొప్పున ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చినటువంటి 3వేల రూపాయల గుర్తించు కార్డులు ఇవ్వాలని, గ్రామంలో రాజకీయ వేధింపులు తగ్గించాలని డిమాండ్ చేశారు. నేడు జరుగనున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మద్యాహ్న భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్యాహ్న భోజన కార్మిక నాయకురాలు సరస్వతి, రేణుక, ఎల్లమ్మ, మానస, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

త్రిపురారం,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:

పల్లెల సత్వర సమగ్రాభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 7నుండి 14 వరకు నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ముగింపు సందర్భంగా గురువారం మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా గత వారం రోజులుగా గ్రామాలలో నిర్వహించిన పారిశుధ్యం,తాగునీటి సమస్య తదితర అంశాలలో సాధించిన పురోగతి,చేపట్టవలసిన చర్యలపై ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రజామోదం పొందేందుకు గ్రామ సభలు నిర్వహించారుపలు గ్రామాలలో భూగర్భజలాలు అడుగంటుతున్న తరుణంలో మంచినీటి సమస్య రాకుండా అందుబాటులో ఉన్న తాగు నీటివనరులు,తాగునీటి సరఫరా.ప్రత్యామ్నాయ మార్గాలతో పాటు సమస్య అధికంగా ఉన్నచోట గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని అందించడం,అందుకు ప్రజల సహకారం అవసరమన్నారు.,గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న మౌలిక వసతుల కల్పన,చిన్ననీటి వనరులు,చెరువులలో పూడిక తీయుట తదితరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతోపాటు పానియాల వినియోగం,విక్రయాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామ సభలలో తీర్మానించారు. అధికారులు తహసీల్దార్ గాజుల ప్రమీల, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభ,ఎంపడివో దూపాటి భిక్షం రాజు,ఏఈలుటి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, నరేష్‌లతోపాటు పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్, కంచి రమేష్, షేక్ జాఫర్, గంటేపొంగు అవినాష్,పట్టెం భిక్షపతి, లింగం రాధిక,తదితరులు ఉన్నారు.






# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవా ఉత్సవం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్దానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. హారతులు, అభిషేకములు, దత్తా త్రేయ సహస్రనామ అర్చనలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధి క సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా జాఫర్

త్రిపురారం,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:





త్రిపురారం మండల పంచాయతీ కార్యదర్శులు నూతన కార్యవర్గం గురువారం స్ధానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపివో ధూపాటి భిక్షంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులుగా షేక్ జాఫర్(చెన్నాయిపాలెం),ప్రధాన కార్యదర్శిగా జెల్లా ఉపేందర్(డొంకతండా),ఉపాధ్యక్షులుగా మేరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి(కాపువారిగూడెం), మందడి సతీష్‌రెడ్డి(కామా రెడ్డిగూడెం),సంయుక్త కార్యదర్శిగా లింగం రాధిక(రాజేంద్రన గర్) కోశాధికారిగా బంటు వాణి(నీలాయిగూడెం)లతోపాటు కార్యవర్గ సభ్యులుగా ఒంటెద్దు హరిత(లచ్చతండా),పట్టేం భిక్షపతి(బొర్రాయిపాలెం),ఆదాస్ శ్రీనివాస్ (బాబుసాయిపేట),అద్దంకి పరంధాములు(రాగడప)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవాధ్యక్షులు కంచి రమేష్ ,గౌరవ సలహాదారులు కోడిరెక్క రాజేంద్ర కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జాఫర్ మాట్లాడుతూ అధికారుల,సహచరుల సలహా, సూచన మేరకు సమన్వయంతో చేస్తూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# కానిస్టేబుల్‌గా ఎంపికైన అనిల్‌కు సన్మానం

త్రిపురారం,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:



త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో హోమ్‌గార్డుగా విధులు నిర్వహిస్తూ డ్రైవర్‌గా పని చేస్తున్న బొల్లెద్దు అనిల్ కానిస్టేబల్‌గా ఎంపిక కావడంతో ఆయనను గురువారం ఘనంగా సన్మానించారు.ఎస్ఐ కైగూరి వీరశేఖర్, ఏఎస్ఐ రామయ్యల ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది ఆయనను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ మామిడి ప్రసాద్, సిబ్బంది రాము, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు,తదితరులు ఉన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలి



**ఆలేరు ప్రభాతవార్త:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల అధ్యక్ష కార్యదర్శులు కందుల నాగరాజు, కాసుల నరేష్ అన్నారు. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో జిల్లా స్థాయి టాలెంట్ టెసన్ట కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అంటే చాలామంది విద్యార్థులు భయాందోళనలకు గురవుతూ ఉంటారు. వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే ఎస్ఎఫ్ఐ ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షలో విద్యార్థులు అందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 18న ఆలేరులోని వెంకటరమణ కళాశాలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని, అరగంట ముందు పరీక్ష సెంటర్ దగ్గరకి రావాలని, పదవ తరగతికి సంబంధించిన అన్ని సబ్జెక్టుల నుండి ప్రశ్నలు వస్తాయని ప్రతిభ కనబర్చిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు ఉంటాయని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్, నాయకులు కాముని ప్రణయ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు ఆత్మరక్షణ కొరకు మెలకువలు తెలుసుకోవాలి



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యతోపాటు ఆత్మరక్షణ కొరకు మెలకువలు తెలుసుకోవాలని, వాటికి కరాటే అవసరం అని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువరాం మండల కేంద్రంలో విక్టరీ షోటోకాన్ కరాటే వారి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి క్లోసింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని నిర్వహించి కరాటేలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఈసీఓ రాధ, నిర్మల జ్యోతి, నోడలన అధికారి డి.స్వామి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అరవిందరాయుడు, కేజీబీవీ ఆత్మకూరు గుండాల ప్రత్యేక అధికారులు ఎం.పద్మ, విజయ, ఎంపీటీసీ యాస కవిత, స్థానిక నాయకులు జన్నాయికోడె నగేష్, బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, గుండెగాని ఐలయ్య, మాధ రవి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యగాలు పొందిన గౌడ కులస్తులను సన్మానించిన గౌడ సంఘం అధ్యక్షుడు



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో ఇటీవల విడుదల అయిన పోలీస్ నియామకాల్లో ఉద్యోగం సాధించిన మల్లం సూర్య ప్రకాష్ గౌడ్, బత్తిని సునీత గౌడ్, లోడి అఖిల గౌడ్, బీసు నరేష్ గౌడ్‌లను గురువారం గౌడ సంఘం కార్యలయంలో ఘనంగా గౌడ సంఘ నాయకలు శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంగం మండల అధ్యక్షుడు రంగ సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న గౌడ్, దేవస్థాన చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్, పంజాల ఐలయ్య గౌడ్, పరకాల నరసయ్య గౌడ్, రంగ శేఖర్ గౌడ్, రంగ స్వామి గౌడ్, పరకాల వెంకన్న గౌడ్, లోడి వెంకటయ్య గౌడ్, మాధ సతయ్య గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, గుండెగాని కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ బిక్షం ఆశయ సాధనకు పాటుపడాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



ఉమ్మడి నల్లగొండ మాజీ ఎంపీ, సిపిఐ నేత కామ్రేడ్ బొమ్మగోని ధర్మ బిక్షం ఆశయ సాధనకు పాటుపడాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. భూదాన్ పోచంపల్లిలో సిపిఐ మండల కార్యదర్శి గోడల నాగభూషణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సిపిఐ మండల జనరల్ బాడీ సమావేశానికి జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గీత పని వారల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏఎంఎంఆర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్మబిక్షం 102వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. గీత పనివారల సంగం జిల్లా కార్యదర్శి అయిన బాబు యాదయ్య గౌడ్, మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బండి యాదగిరి గౌడ్, సంఘం ప్రతినిధులతో కలిసి ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారిలో సంఘం నేతలు, సిపిఐ మండల పట్టణ నాయకులు, ధర్మబిక్షం అభిమానులు తదితరులు పాల్గొని ధర్మ బిక్షం ఆశయాలను సాధిద్ధాం అని నినాదాలు చేశారు.

# ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందించిన గ్రామపంచాయతీ కార్మికులు

**వలిగొండ ప్రభాతవార్త:**

ఎంపీడీవో జితేందర్ రెడ్డికి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో రాష్ట్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకుందరూ పాల్గొంటారని తెలియజేస్తూ సమ్మె నోటీసు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల గ్రామ పంచాయతీ సిబ్బంది లలిత, రేణుక, నరసమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.






# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామంలో ఎన్ఆర్‌జిఎస్ కింద మంజూరైన సీసీ రోడ్ నిర్మాణ పనులను గురువారం ప్రత్యేక అధికారి దీప్తి, పంచాయతీ రాజ్ సెక్రెటరీ మహేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, యూత్ మండల అధ్యక్షులు ఉట్కూరి సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, సుంచు యాకుబ్, ఉట్కూరి అంజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిప్యూటీ తహసిల్దార్‌కు సన్మానం

**ఆలేరు ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రంలో బదిలీపై వచ్చిన నూతన ఆలేరు డిప్యూటీ తహసిల్దార్‌గా ప్రదీప్ బాధ్యతలు చేపట్టడంతో గురువారం మీసేవ ఆపరేటర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు శ్రవణ్‌కుమార్, స్వామి, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మగాని ధర్మభిక్షంకు గౌడ సంఘం ఘననివాళి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత, నిరంతరం గీతన్నల సమస్యలపై అహర్నిశలు కొట్లాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా ఆత్మకూర్(ఎం) గౌడ్ సంఘం అధ్యక్షులు పంజాల నర్స య్య గౌడ్ ఆధ్వర్యంలో విప్లవ జేజేలు పలుకుతూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు గౌడ్, రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల చిరునామా బొమ్మగాని ధర్మభిక్షం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసిన పోరాటాల చిరునామా బొమ్మగాని ధర్మభిక్ష ం అని గీత పనివార్ల సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు పాలకూరి బాబు అన్నారు. దివంగత కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని హుజూర్‌నగర్‌లో గీత పనివార్లసంఘం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని, పేదవర్గాల సమస్యల పరిష్కారంకోసం, గీత పని వార్ల సంఘం సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులుసోమగాని కృష్ణ, చెనగాని సైదులు, గుండు పాపులు, చెనగాని లింగయ్య, పొలగాని సైదులు, పసుమతి వెంకటేశ్వర్లు, గుండు వెంకటేష్, చనగాని వెంకటేష్, విజయ్, సోమగాని లక్ష్మమ్మ, పాలకూరి యశోద, గుండు పిచ్చమ్మ, మల్లమ్మ, స్వామిగాని తిరుపమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



ఎనిమియా ముక్త భారత్ కార్య క్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్.బి.ఎస్.కె.టీం ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో రక్తహీనత గల బాల బాలికలను గుర్తించి వారికి టాబ్లెట్స్ అందజేశారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు నాగేందర్, కె.మంగ, ఏఎన్ఎం ఉమ, ఆదిశంకర్, ప్రధానోపాధ్యాయురాలు జయవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అప్రమత్తత అవసరం

**- ఎస్ఐ జి.ముత్తయ్య**

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకొని జాగ్రత్త పడాలని ఎస్ఐ జి.ముత్తయ్య అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల విషయమై అవగాహన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత నేరాలలోకూడా సాంకేతికతను ఉపయోగించి అమాయకులైన సామాన్యులను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆండ్రాయిడ్ ఫోన్ వాడే విద్యార్థులు గుర్తు తెలియని లింక్‌లను ఓపెన్ చేయవద్దని, ఇతరులకు బ్యాంకు వివరాలు, ఓటిపి వంటివి తెలియజేయవద్దని సూచించారు. ప్రభుత్వ అధికారులం, బ్యాంక్ అధికారులం అంటూ వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని, అలాంటి కాల్స్ వస్తే వెంటనే బ్యాంక్‌కు లేదా సంబంధిత కార్యాలయానికి వెళ్లి అనుమానం నివృత్తి చేసుకోవాలని సూచించారు. బాలికలు, మహిళల భద్రతపట్ల షీ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు గురయ్యే వారు డయల్ 100కు ఫోన్ చేయాలని, సైబర్ నేరాల బారిన పడినవారు టోల్ ఫ్రీనెం.1930కు కాల్ చేసి రక్షణ పొందాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలను అవగాహన ఉన్న యువత చైతన్యపరిచి సైబర్ నేరాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ వి.డి.ఎస్ .ప్రసాద్, ఎస్ఐలు బలరాంరెడ్డి, లింగారెడ్డి, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం నేరేడుచర్ల చైర్మన్, వైస్ చైర్మన్‌లు బచ్చలకూరి ప్రకాష్, అలక సరిత, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిల్ సభ్యులతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు,సిపిఐ పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పూలమాలలతో, పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నేరేడుచర్ల పట్టణ ప్రజలకు చేసిన సేవలపట్ల పలువురు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, కొదమగుండ్ల సరిత, కుంకు సులోచన, వేమూరి నాగవేణి, భాషా, షహనాజ్, సిపిఐ నాయకులు యల్లబోయిన సింహాద్రి, ముళ్ల జానయ్య, కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, ఎ.లక్ష్మి, చిలకరాజు శ్రీను, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ స్వాతి, జూనియర్ అకౌంట్స్ అధికారి శారద, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌కు అన్ని రకాల పరిశ్రమల యాజమాన్యం సహకరించాలని పిలుపు

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని అన్ని రకాల రైస్ మిల్లులు, బ్యాంక్ సిబ్బంది నేడు జరిగే భారత్ గ్రామీణ బంద్ ప్రాధాన్యతను వివరిస్తూ యాజమాన్యాన్ని, కార్మికులను కలిసి మనవి చేశారు. ఈ సందర్భంగా బంద్ జయ ప్రదం చేయాలని కోరుతూ గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్స రాల బిజెపి ప్రభుత్వం కార్మికులకు ఎలాంటి న్యాయం చేయకపోగా అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి తెచ్చుకున్న హక్కులను రద్దు చేశారని వారన్నారు. కనీసం కార్మికులకు అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంలో కార్మికుల సంఘం పెట్టుకునే పరిస్థితి లేదని వారు వాపోయారు. కనీసం సమ్మె చేసే హక్కును కూడా రద్దు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశం యొక్క ప్రగతి కార్మికులపై ఆధారపడినప్పటికీ మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని వారు విమర్శించారు. ఈ కార్య క్రమంలో రైతుసంఘం, కార్మికసంఘం నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, బెల్లంకొండ గురవయ్య, రేపాకుల మురళి, జానకిరాములు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల మున్సిపాల్టీ వార్షిక బడ్జెట్ రూ.24 కోట్ల 17లక్షల 90వేలు

**- పారిశుద్ధ్యానికి, త్రాగునీటికి ప్రాధాన్యత**

**- బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ప్రకాష్**

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు పెద్దపీట వేస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అన్నారు. గురువారం మున్సిపల్‌కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. నేరేడుచర్ల మున్సిపాల్టీలో 2024-25 సంవత్సరంలో అంచనా బడ్జెట్ వ్యయం రూ.24 కోట్ల 17లక్షల 90వేలు కాగా సాధారణ పరిపాలన సిబ్బంది జీతభత్యాల కేటాయింపుల తర్వాత ఇంజనీరింగ్, నీటిసరఫరా, పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్య కార్మికులకై రూ.20.10 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు, అలాగే రూ.49 లక్షలు గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించినట్లు, సాధారణ పరిపాలన సిబ్బంది జీతభత్యాలకు రూ.1 కోటి 35 లక్షల 80వేలు ఖర్చు చేస్తున్నట్లు అంచనా బడ్జెట్ రూపొందించినట్లు వెల్లడించారు. మున్సిపాల్టీ సాధారణ ఆదాయం ద్వారా రూ.1.58 కోట్లు, మార్కెట్ ఫీజు ఎగ్రిమెంట్ ఫీజు కుళాయి పనులు లైసెన్స్ ఫీజుల ద్వారా రూ.31 లక్షల10వేలు, ఇతర ఆదాయాల ద్వా రా రూ.19 కోట్ల 98 లక్షల ఆదాయం మున్సిపాల్టీకి లభించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జూనియర్ అకౌంటెంట్ అధికారి శారద ఆదాయ వ్యయాల వివరాలను చదివి వినిపించారు. ఇతర మున్సిపాల్టీలలో వినియోగిస్తున్న విధంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా పట్టణంలోని మంచినీటి ట్యాంకులను నింపి రాబోయే వేసవిలో ప్రజలకు నిరంతరంగా మంచినీటి సరఫరాను అందించాలని, ఈ విషయమై కౌన్సిల్ సభ్యులందరు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లాలని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొణతం చినవెంకటరెడ్డి సభ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం కౌన్సిల్ సభ్యులందరు ఏకవాక్యంతో బడ్జెట్ ఆమోదించారు. బడ్జెట్‌సమావేశంలో వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, కొదమగుండ్ల సరిత, కుంకు సులోచన, అమరారపు లలితా భరత్,వేమూరి నాగవేణి, భాషా, షహనాజ్, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం

### -భారీగా తరలివచ్చిన భక్తులు

### -కళ్యాణంలో పాల్గొన్న 100 మంది దంపతులు

వేములపల్లి ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఐదవ వార్షిక కళ్యాణమహోత్సవం దీక్ష స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే వివిధ రకాల పుష్పాలతో వేద పండితులు సూర్యకుమార్ శర్మ గోపయ్య స్వామి తిరుపతమ్మ అమ్మవార్లను అలంకరించారు. కళ్యాణమహోత్సవానికి పరిసర గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారి కళ్యాణమహోత్సవంలో వంద మందికి పైగా జంటలు కళ్యాణంలో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాలు అంతా అమ్మ శరణం తిరుపతమ్మ శరణం స్వామి శరణం గోపయ్య శరణమని నామ స్మరణంతో మారిమోగాయి. దీక్ష స్వాములు, గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగరంగవైభవంగా అమ్మవారి ఊరేగింపు



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీక్షా స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు దేవాలయ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక

### -చైర్మన్‌గా తాళ్ల వెంకటేశ్వర్లు

వేములపల్లి ప్రభాతవార్త:

మండలంలోని ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామ లింగేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గం ఏర్పాటుకుగాను గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామాజిక సేవకుడు తాళ్ల వెంకటేశ్వర్లును శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామిదేవాలయ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడ్డ నాయకులకు గుర్తింపుగా తాళ్ల వెంకటేశ్వర్లును దేవాలయ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ ఎంపీటీసీ వలంపట్ల అబ్రహం దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్లఉ అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల



లక్ష్మారెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, దాతల సహకారంతో దేవాలయంతో పాటు గ్రామభివృద్ధికి తాళ్ల వెంకటేశ్వర్లు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాక్షించారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి: ఎంపీపీ

### -చివరి రోజు గ్రామసభల ఏర్పాటు

### -పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ పారిశుద్ధ్య వారోత్సవ పనులు గురువారం ముగిశాయి. చౌళ్ళరామారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వారోత్సవాల ముగింపు గ్రామసభలో ఎంపీపీ దర్శనాల అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం తాజా గ్రామ పాలకవర్గ సభ్యులను, సిబ్బంది, అధికారులను, కాంగ్రెస్ గ్రామశాఖ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మనగోటి



జోజి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ మందుల లక్ష్మీ, మాజీ వార్డు సభ్యులు, భాస్కర్ రెడ్డి, కిరణ్, మౌనిక, రేణుక, గ్రామ సిబ్బంది మల్లేష్, యాదగిరి, నాగరాజ్, సోమలింగమ్మ, గ్రామస్తులు రవీందర్, మదన్మోహన్, సోమన్న, వెంకన్న, శ్రీను, సోమన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

## మునుగోటియాదగిరికి మాతృ వియోగం

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మునుగోటి యాదగిరి మాతృ మూర్తి మునుగోటి మల్లమ్మ(65) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, తిప్పర్తి జెడ్పిటీసీ పాశం రాంరెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, అల్లుడు పందిరి చందు, తిప్పర్తి పిఎసిఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్ తదితరులు ఇందుగుల గ్రామంలో మునుగోటి యాదగిరి స్వగృహంలో మునుగోటి మల్లమ్మ



భౌతికకాయాన్ని సందర్శించి పార్థివదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం మునుగోటి యాదయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా జర్నలిస్టుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

నాగారం ప్రభాతవార్త:

ఈనెల 20వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే టియుడబ్ల్యూ ఐజేయు సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ కోరారు. గురువారం నాగారం మండల జర్నలిస్టులకు సర్వసభ్య సమావేశ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. టియు డబ్ల్యూ ఐజేయు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయని అన్నారు. ఈ కార ్యక్రమంలో జర్నలిస్టులు



వీరమల్లు శ్రీనివాస్, నరేష్ వెంకన్న, భాష లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు మానిసక ఒత్తిడికి గురికావద్దు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని గురువారం మండలంలోని గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల, కంచనపల్లి కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలకు మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. వంటగది పరిశుభ్రత పాటించాలి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ శారద, ఎంపిహెచ్ఎస్ సరోజిని, ప్రిన్సిపాల్ రూప, సరిత ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పావురాలగూడెం ఆంజనేయ స్వామి ఆలయంలో చోరీ

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం మండలం పావురా లగూడెం గ్రామంలోని ఆంజనే యస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దాదాపు రూ.50వేల విలువ గల సొత్తు, నగదు చోరికి గురయింది. ఇందుకు సంబంధించి శాలిగౌరారం హెడ్ కానిస్టేబుల్ నజర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పావురాలగూడెం గ్రామ శివారులోని ఆంజనేయులు స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి బీరువాను పగుల గొట్టారు. దాంట్లో రూ.10వేలు, హుండీని పగుల గొట్టి దాదాపు 15వేలు, మైక్ సెట్ అంప్లివైర్, గంటను ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన సొత్తు దాదాపు రూ.50వేల వరకు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు గోదల వెంకటరెడ్డి శాలిగౌరారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని హెడ్ కానిస్టేబుల్ నజీర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకొని కేసు నమోదు చేశారు. గత 6 నెలల క్రితం కూడా ఈ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీని పగుల గొట్టి నగదు ఎత్తుకెళ్లిన సంఘటన జరిగింది.

## లైబ్రేరియన్ ఉద్యోగానికి ఎంపికైన యువతి

నాగారం ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గురుకుల స్కూల్ లైబ్రేరియన్ ఫలితాలలో మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన వేముల ధనలక్ష్మి లైబ్రేరియన్ ఉద్యోగం సాధించింది. వేముల ధనలక్ష్మి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంది. ఈ సందర్భంగా పస్తాల గ్రామస్తులు లైబ్రరీ ఉద్యోగం సాధించిన ధనలక్ష్మిని గురువారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. సన్మానించిన వారిలో మల్యాల అశోక్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**-తహశీల్దారు కార్యాలయం నుండి ఎడ్లబండ్లతో భారీ ర్యాలీ**

**-పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్‌సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గురు వారం మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆధ్వర్యంలో అనంతాద్రి గుడి పక్కన సేవాలాల్ ఆలయ స్థలంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక తహ



శీల్దారు కార్యాలయం నుండి ఆలయం వరకు ఎమ్మెల్యే మురళినాయక్ సతీసమేతంగా నాయ కులు, బంజారులతో కలసి భారీ ర్యాలీగా ఆలయం స్థలం వద్దకు వెళ్లారు. అనంతరం సేవాలాల్ మహారజ్‌కు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ఆవరణలో హార్టికల్చర్ అధికారి సూర్య నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవా లాల్ మహా రాజ్ జయంతి వేడుకలు ప్రభుత్వ లాంచనాలతో జరుగడం సంతోష కరంగా ఉందన్నారు. ప్రభుత్వం సెలువు ప్రకటించడం హర్షనీయం అన్నారు. గత ప్రభు త్వాలు సెలవు ప్రకటించ కుండా కాల యాపన చేస్తూ బంజారులను పట్టించు కోకుండా వారి మనోభా వాలను దెబ్బ తీశా రన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధే ధ్యేయంగా పనిచే స్తుందని ఇందిరమ్మ రాజ్యంలో అందరికి మంచి రోజులు వచ్చా యన్నారు. రాష్ట్రంలో 40లక్షలకు పైగా ఉన్న గొండు బంజా రులకు అన్యాయం జరుగుతుందని వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రికి విన్నవించగా వారు వెంటనే స్పందించి ప్రభుత్వ లాంచనాలతో సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించాలని ఆదే శించడం చాలా సంతోకరం అన్నారు. గత ఎన్నికల్లో బంజారులు అధికంగా ఉన్న నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారి విజయాన్ని నమోదు



చేసుకుందని అన్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీలో తీర్మాణం చేసి నాణెంపై సంత్‌సేవాలాల్ చిత్రం వచ్చే విధంగా కృషి చేస్తానని అనడం నిజంగా అమోఘం అన్నారు. గత పది సంవత్సరాల నుండి వస్తున్నాం పోతు న్నాం అన్న విధంగా వచ్చిపోయే వారిని ఇక్కడ కనీస వసతులు కూడా ఏర్పాటు చేయ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆలయ నిర్మాణం పూర్తిచేస్తామని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు వివిధ తండాల నుండి వచ్చిన లంబా డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జెడ్పిటిసి, ఎంపిటిసిలు, సంబందిత ప్రభుత్వ అధి కారులు, జిల్లా పోలీస్ అధికారులు, సేవా లాల్ నాయకులు, బంజార సొదరులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి

**-జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేత**

*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త*

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న అన్నిరకాల క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు రుక్మొద్దిన్ ప్రభు త్వాన్ని కోరారు. శుక్రవారం సంబందిత వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారికి అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ నేడు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హైద్రాబాద్ కోటిలో జరిగే ఒక్కరోజు సమ్మెలో అఖిలపక్ష సంఘాలకు మద్ధతుగా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆఫీస్ స్టాఫ్ గత 6సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అదే విధంగా ఫీల్డ్‌ఫోర్స్‌లో గత 23 సంవత్స రాలుగా పనిచేస్తున్న వారందరిని వెంటనే రెగ్యు లరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పనికి తగిన సమాన వేతనాన్ని అందించా లన్నారు. గత ప్రభుతం రెగ్యులరైజ్ చేస్తామని మభ్యపెట్టి కాలం వెల్లదీశారని కొత్త ప్రభుత్వం అయినా తమ బాధను అర్ధంచేసుకొని రెగ్యులరైజ్



చేసి తమకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి రాత్రి, పగలు అనగా విధులు నిర్వహిస్తున్నామని, కుటుం బాలకు దూరంగా ఉంటూ సక్రమంగా విధులు నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నా మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మమ్ముల్ని రెగ్యులరైజ్ చేసి మా కుటుంబాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మొత్తం 17రకాల డిమాండ్స్ నిర్వహించదగ్గవిగానే ఉన్నా యని పెద్దపెద్దవి ఏమి కావని వాటన్నింటిని పరిగణ లోకి తీసుకొని అమలు చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సుల వేతనం 29900 ఇస్తున్నారని వీరికి రూ.44,600 ఇవ్వాలన్నారు. డిపిఎంయు, డియంహెచ్‌వో ఆఫీస్‌లో డిపివో, డిడియం, డిఎయం,డివోపయం,డిఏఒల అందరికి కూడా సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలన్నారు. ఎన్‌హెచ్‌యం స్కీంలో పనిచేస్తున్న అకౌంటెంట్, డిఈవోలకు ఎల్.డి క్యాడర్ ఫిక్ చేయాలన్నారు. యుపిహెచ్‌సి సపోర్టింగ్ స్టాఫ్‌కు జివో నెంబర్ 51ప్రకారం రూ.21000 వేతనాన్ని అందజేయా లన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులను వయస్సుతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ నియామకాలలో వయసు సడలింపు చేయాలని కోరారు. ఎన్‌హె చ్‌యం స్కీంలో అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్న వారందరికి రాష్ట్రప్రభుత్వం పి.ఆర్.సి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్, డిఎ, హెచ్.ఆర్.ఏ చెల్లించాలని, వారందరి సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వసంత, డిడిఎం శ్రీనివాస రావు, సభ్యులు సౌమిత్, నీలిమ, శ్వేత, అశోక్, శ్రీనివాస్, రవి, ఉమాకర్, శేషాద్రి తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*





వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సంత్ సత్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల సందర్భంగా గోర్ జాతి ఆణిముత్యం బానోతు వెంకన్న నేతృత్వంలో నగరంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగశాయిపేటలో ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘ సంస్కర్త అని, పోరాట వీరుడు అని, లంబాడీలు తండాల్లో స్థిర నివాస ఏర్పాటుకు కృషి చేసి వ్యక్తి అని అన్నారు. అహింసా మార్గం బోధించారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎన్నో హితబోధలు చేశారని, లంబాడీల ఆరాధ్య దైవంగా సేవాలాల్ మహారాజ్‌ని కొలుస్తారని, నేటికీ గిరిజన లంబాడాలు వారిని స్మరించుకోవడం ఆయన గొప్పతనాన్ని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమంలో గోర్‌మతి మాళవ్ సంక్షేమ సంఘం సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేపెద్ది

*నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మచ్చిక వసంత రవీందర్‌గౌడ్ కూతురు దివ్య అనిల్‌గౌడ్ వివాహ మహోత్సవంతో పాటు లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాగండ్ల కొమురయ్య లక్ష్మి దంపతుల కూతురు లలిత ప్రశాంత్ యాదవుల వివాహ మహోత్సవ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట ఎంపిపి ఊడుగుల సునీత, ప్రవీణ్‌గౌడ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

*నల్లబెల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన ఫర్టిలైజర్ షాజ్ యాజమాని మచ్చిక వసంత రవీందర్ గౌడ్ దంపతుల కూతురు దివ్య-అనిల్‌గౌడ్‌ల వివాహ మహో త్సవానికి రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై నూతన వదూవరులను ఆశీర్వ దించారు. వీరి వెంట స్థానికకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపీడీవో, ఎంపీవోలకు క్షేత్రస్థాయి శిక్షణ

**-జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్**

*లింగాలఘణపురం, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*



లింగాల ఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాయ లంలో ఎస్బీఎం లబ్ధిదారుల పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఎంపీడీవో, ఎంపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లబ్ధిదారుల వివరా లన్నింటిని వారి వారి మండలాలకు చేరవేయ డమైందన్నారు. ఈ నేపథ్యంలో 2018నుంచి నేటి వరకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు మంజూరై కట్టినటువంటి లబ్ధిదారుల బిల్లుల చెల్లింపు వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించిన శిక్షణను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా ఎస్బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్ వారికి వివరించారు. ఈ మేరకు సంబంధిత మండలాల ఎంపీడీవో, ఎంపీఓలకు కలెక్టర్ సూచనలు చేశారు. అలాగే వివిధ అంశాలపై వారు అడిగిన సందేహాలను నివృతినత చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మొగులప్ప, జడ్పీసీఈవో అనిల్ కుమార్, అడిషనల్ ఆర్డీవో చంద్రశేఖర్, వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారంతో ముగిసినట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించగా, విద్యార్థిని విద్యార్థులకు గురువారం ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 127మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 124మంది విద్యార్థులు హాజరుకాగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సహకారం అందచేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తోపాటు జిల్లా అధికారులకు ఇంటర్మీడియట్ సిబ్బందికి డీఐఈవో బైరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియచేశారు.

# మేళ్లచెరువు తిరునాళ్ల జాతర పట్ల ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే







**మేళ్లచెరువు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి దేవాలయంలో మార్చి 8నుంచి 5 రోజులపాటు జరుగు మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవములు, బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర ఏర్పాట్లను గురువారం సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతర కార్య క్రమాలలో 5 రోజులు పాల్గొనే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తామని, 700 మంది పోలీస్ సిబ్బంది నిరంతరం భక్తులకు అందుబాటులో జాతర కార్యక్రమాలలో ఉంటారని, భారీ పోలీస్ బందోబస్త్‌తో తిరునాళ్ల జాతర కార్యక్రమాల నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు. శ్రీస్వయంభు శివలింగమును భక్తులందరు మంచిగా దర్శించుకునేందుకు క్యూలైన్ల ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలిచ్చా రు. ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎద్దుల పందేలు జరుగు ప్రదేశములను, లైటింగ్ ప్రభల సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంతాన్ని పరిశీలించారు. వేలాది వాహనముల కోసం 6చోట్ల పార్కింగ్ స్థలాలను ఎం పిక చేశారు. జాతరలో వందలాది మిఠాయిదుకాణములు, బొమ్మల దుకాణములు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు. పోలీస్ కం ట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భారీ తిరునాళ్ల జాతర ప్రశాంతంగా జయప్రదంగా జరిగేందుకు ప్రతి ఒక్క రు భక్తి శ్రద్ధలతో ఉండాలని, సహకరించాలని కోరారు. స్వయంభు శం భులింగమును దర్శించుకున్నారు. ఈ కార్య క్రమాలలో ట్రైనీ ఎస్పీ రాజీవ్ మీనా, సిఐ రజితారెడ్డి, ఎస్ఐలు పరమేష్, సురేష్‌యాదవ్, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు ప్రభుత్వం నుంచి రూ.కోటి నిధులు మంజూరు

**మేళ్లచెరువు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 8 నుంచి 5 రోజులపాటు జరుగు మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవములు, బ్రహ్మోత్సవములు, భారీ స్థాయి తిరునాళ్ల జాతర ఏర్పాట్ల కోసం, భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం నుంచి గురువారం రూ.కోటి నిధులను భారీ నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేయించారని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిదులు, మరియు ఉత్తమ్ కార్యాలయ అ ధికారులు తెలియజేశారు. గ్రామ ప్రజాప్రతినిధులంతా హర్షం వ్య క్తం చేస్తూ ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## నందికొండలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాస

తీర్మానం నెగ్గడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ చీలిక వర్గం, కాంగ్రెస్ కౌన్సిలర్లు మొత్తం 9 మంది ఓటేశారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూషరెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ పదవిని కోల్పోయారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో చెన్నయ్య ఆధ్వర్యంలో 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ ప్రతిపాదించగా మిగతా ఎనిమిది మంది సభ్యులు ఆమోదించారు. మున్సిపాలిటీలోని 12 మంది కౌన్సిలర్లకు గాను ఒకరు చనిపోగా 11 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 9 మంది కౌన్సిలర్లు ఏకతాటిపై ఉండడంతో చైర్‌పర్సన్‌కు పదవీగండం తప్పలేదు. మున్సిపల్ పీఠం కోల్పోవడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో నిరాశ అలుముకున్నది. మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కాంగ్రెస్‌కు చెందినవారే తదుపరి చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

### హాజరైన 9మంది కౌన్సిలర్లు....

చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా నోటీసులు అందజేసిన 9 మంది సభ్యులుగా నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కౌన్సిలర్లు, ఈర్ల రామకృష్ణ, తిరుమలకొండ మోహన్‌రావు, మంగ్తా నాయక్, రమేష్ జీ, రమావత్ శిరీష మోహన్‌నాయక్, ఆదాసు నాగరాణి విక్రమ్, నిమ్మల ఇందిరా, అన్నపూర్ణ, నంద్యాల శ్వేతారెడ్డి ఉదయం 10.30 ని.లకు కౌన్సిల్ సమావేశ మందిరానికి చేరుకున్నారు. కోరంకు సరిపడా హాజరు ఉండడంతో



ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో మేరకు ఫోటో వీడియో చిత్రీకరణ ద్వారా 9 మంది కౌన్సిలర్ల సంతకాలు సేకరించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా వ్యతిరేకంగా ఓటింగ్ నిర్వహించారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మొత్తం 9కి 9మంది కౌన్సిలర్లు చేతులు పైకెత్తడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ధృవీకరించారు. కొత్త చైర్‌పర్సన్ ఎన్నికను తేది ప్రకటిస్తామని తెలిపారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక లాంఛనమే. నందికొండ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్‌ల రాజీనామాలను రాష్ట్ర మున్సిపల్ పరిపాలనశాఖ ఆమోదించిన అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల కానుంది. కొత్త కార్యవర్గానికి సమయం పట్టే అవకాశాలున్నాయి. నోటిఫికేషన్ వెలువడగానే చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక జరుగనుంది.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొగమంచుతో కమ్మేసిన రోడ్లు

పొగమంచుతో దారి కనిపించక ప్రమాదాలు



**చండూరు,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గత రెండు మూడురోజులుగా ఉదయం 6దాటితే చాలు 8గంటల దాకా వాహనదారులకు ,ప్రయాణికులకు పొగమంచుతో దారి కనబడక ,ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు బద్రత ,రోడ్డు ప్రమాదాల దృష్ట్యా జంక్షన్‌ల వద్ద లైటింగ్ పెంచాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,గ్రామాల వెంట ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.వాహనాల లైటింగ్ కండిషన్‌లో ఉండాలని, మంచు ఎక్కువగా ఉంటే హెడ్‌లైట్ తక్కువ ఎత్తులో ఉంచాలని, వాహనాలు తక్కువ వేగంతో నడపాలని సూచించారు. అదేవిదంగా డ్రైవింగ్ సమయంలో పాటలు,మ్యూజిక్‌లు పెట్టుకోవద్దని, ఇతర వాహనదారులు చేసే శబ్దాలను గమనించాలని తెలిపారు.రహదారిపై వాహనాన్ని నిర్దిష్టమైన మార్గంలో నడపాలని,ఇతర వాహన దారులకు ఇబ్బంది కలిగించేలా లైన్ క్రాస్ చేయవద్దని పేర్కొన్నారు.యూటర్న్ తీసుకునే ముందు ఇండికేట్ వేయాలని సూచించారు. వాహనాల గ్లాస్ తేమ, నీటి బిందువులు లేకుండా చూసుకోవాలని,ఓవర్‌టేక్ చేయకుండా , వాహనాల మధ్య దూరం పాటించాలని తెలిపారు. ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండి ముందు వెనుక వాహనాలను,బాటసారులను ,పశువులను గమనించాలని సూచించారు. చండూరు మున్సిపాలిటీలో పొగమంచు పోయిన తరువాతనే వాహనాలుగాని, ప్రయాణికులు,వాకర్స్ వెళ్లాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.